

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా








సంపుటి - 06 | సంచిక 270 | ఎడిటర్ : బరిగెల శివ | మంగళవారం 26, ఆగస్టు 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# సవరణ బిల్లు సక్కదేనా..?



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

ఉన్నపాటుగా బిల్లు ఎందుకు తెరపైకి వచ్చింది

భారత రాజ్యాంగ 13వ సవరణ బిల్లు సరైనదేనా

దేశప్రజలను తప్పుదోవ పట్టించడానికి బిల్లుప్రవేశపెట్టారా !

ఓట్ల చోరీ విధానంపై కేంద్ర ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు

సుప్రీం కోర్టు అనుమతులు లేనిది ఈడి ఐటి సిఐడి కేసులను కట్టడానికి వీలు లేదు


జైలు జీవితాలు గడిపినోళ్ళు బిజెపిలో చేరితే అన్ని మాఫీయేనా


బీహార్లో 65 లక్షల ఓట్లు తొలగించారు దేనికోసం

అక్రమ ఆస్తుల సంపాదకులు ఈ చట్టం కిందికి రారా !

ఢిల్లీ లిక్కర్ కేసు పెద్ద బూటకం ప్రజాస్వామ్యం

ప్రజాస్వామ్యబద్ధంగా రాజకీయాలు కొనసాగడం లేదు : డాక్టర్ బరిగెల శివ




హైదరాబాద్ జై భీమ్ డెస్క్:-

దేశ రాజకీయాల్లో కక్షలు నెరవేర్చుకోవడం కోసం భారత రాజ్యాంగ 130వ సవరణ బిల్లును తీసుకొచ్చినట్లుగా ఉందని డాక్టర్ బరిగల శివ తీవ్రంగా విమర్శించారు.భారత అత్యధిక న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు అనుమతులు లేకుండా రాజ్యాంగ విల్లను సవరణ చేసే అవకాశాలు ఉండకూడదన్నారు. ఏ రాష్ట్రంలోనైనా ప్రతిపక్ష నేతలైన ముఖ్యమంత్రి పై కేసులు కట్టాలంటే ప్రింకోర్టు అనుమతులు తప్పకుండా తీసుకోవాలన్నారు.దానితోపాటు రాష్ట్ర పరిధిలోని ముఖ్యమంత్రులు అనుమతులు లేకుండా క్యాబినెట్ అనుమతులు లేకుండా కేంద్ర ఈ డి సంస్థలు రాష్ట్రాలపై దాడులు చేసే సంస్కృతిని పూర్తిగా తొలగించాలన్నారు.ప్రతిపక్షాలను కేంద్ర కేసుల్లో ఇరికించి జైళ్ళ పాలు చేసి ప్రభుత్వాలను రద్దు పరచాలనే దుర్బుద్ధి 130 వ సవరణ బిల్లులో స్పష్టంగా కనిపిస్తుందన్నారు. బీహా రులో 65 లక్షల ఓట్లు తొలగించి మోసగించడమే కాకుండా దేశానికి ఏం సంకేతం ఇద్దామని దొంగ పనులు చేశారు కేంద్ర ప్రభుత్వం ప్రతినిధులు ఒక్కరు నోరు మెదుపబడం లేదన్నారు.భారతదేశ ఎన్నికల నియమావళి చేతుల్లోనికి తీసుకొని దేశ అన్ని రాష్ట్రాల్లోని ఎన్నికలను స్వలాభాల కోసం నడిపిస్తూ సొంత లాభాలను పాటిస్తున్న బిజెపి దేశ ప్రజలను మోసం చేస్తుందన్నారు.భారతదేశానికి సుప్రీంకోర్టు మొదటి ప్రాధాన్య రక్షణగా భారత రాజ్యాంగానికి అండగా నిలుస్తున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం సుప్రీం ధర్మాసనాన్ని శాసించే అక్రమ రాజకీయాలకు అప్రజాస్వానికి రాజకీయాలకు పాల్పడుతుండడం సిగ్గుకరమన్నారు.ఇకపై సుప్రీంకోర్టు అనుమతులు లేకుండా రాజ్యాంగ బిల్లులు సవరించడానికి ఆమోదించడానికి వీలు లేకుండా ఉండేలా చూడాలన్నారు.రాజకీయ స్వార్థం కోసం భారత రాజ్యాంగాన్నిన్ని హోవులుగా వాడుకుంటున్న నాయకులను రాజకీయాలకు దూరంగా ఉంచాలన్నారు.అలాంటి వాళ్ల స్వార్థపరయోజన రాజకీయాల వల్ల దేశ రాజకీయాల విలువలు ప్రమాదంలో పడే ఆస్కారం ఉందన్నారు.న్యాయస్థానాల పరిధిలో అందరూ సమానులే అయినప్పుడు ఉన్నత న్యాయస్థానాలను అత్యున్నత న్యాయస్థానాలను ధిక్కరించే విధంగా పార్లమెంటులో అధికారం ఉందని చట్టాలను సవరించుకుంటూ పోతే ఇక న్యాయస్థానాలు

- మిగతా 2లో..

## కార్మిక శాఖ మంత్రిది కమ్మని మనస్సు

మంత్రి పదవిని హుందాగా కొనసాగిస్తున్న మంత్రి వివేక్ వెంకటస్వామి

తండ్రి శాఖకే ప్రాధాన్యత నిచ్చి ప్రజాసేవ చేస్తున్నారు

ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయేందుకు తీవ్రంగా కష్టపడుతున్నారు

హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం లో మంత్రి వివేక్ వెంకటస్వామిని మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్,బరిగెల శివ

2



## సీఎం ప్రధాన పిఆర్ఓ దూర దృష్టి గల అధికారి



ప్రజల ఆలోచన విధానాన్ని అమలుపరిచే విధంగా చూస్తున్నారు

అన్ని కార్యక్రమాలను సమన్వయ పరచడం అంతా సులభం కాదు

ఏరి కోరి తెచ్చుకున్న సిపిఆర్ఓ ముఖ్యమంత్రి పరువును పెంచుతున్నారు

2

అన్నీ తానై దగ్గరుండి చూసుకుంటున్నారు

ఐఏఎస్ హెూదాకు గౌరవంగా ముందుకు సాగుతున్నారు

ముఖ్యమంత్రి సిపిఆర్ఓ మల్సూర్ ను మర్యాదపూర్వక కలసిన డాక్టర్ బరిగెల శివ

## ఉస్మానియాను స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్‌లా అభివృద్ధి చేద్దాం

తెలంగాణ, ఉస్మానియా రెండూ అవిభక్త కవలలు

తెలంగాణ పదానికి ప్రత్యామ్నాయం ఉస్మానియా

మహామహులంతా ఇక్కడి నుంచి ఉద్భవించిన వారే

ఓయూకు పూర్వ వైభం తీసుకొచ్చేలా ప్రతిపాదనలు

నిధులు ఇచ్చి అభివృద్ధి చేసేందుకు వెనకాడం

నరిసించే వారికి సమాధానం చెప్పేందుకు సిద్ధం

యూనివర్సిటీ అభివృద్ధి అధ్యయనానికి ఇంజనీర్స్ కమిటీ

ఓయూలో వసతి గృహాలను ప్రారంభించిన సిఎం రేవంత్

6



# సవరణ బిల్లు సక్కదేనా..

మొదటి పేజీ తరువాయి

ఉండేందుకన్నారు. పార్టీలు మారిన రాజకీయ నాయకులకు రాజకీయ చట్టాలు ఎందుకు వెసులుబాటు కల్పిస్తున్నాయన్నారు.న్యాయస్థానాలు ఆజ్ఞాపిస్తూ కఠినమైన ఉత్తర్వులు జారీ చేస్తున్నప్పటికిని పార్టీలు మారిన రాజకీయ నాయకుల స్థానాలలో ఉప ఎన్నికలు జరగవలసి ఉంటుండగా ఆయా ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తన్నట్టుగా వ్యవహరిస్తుండడం దేనికి సూచన ఆయా ప్రభుత్వాలు తెలియజేయాలన్నారు.దేశమంతా ఈవీఎం ఎన్నికల నియమావళి దేశ ప్రజలను గందరగోళంలోనికి నెట్టేస్తుందని కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడుతున్న సందర్భాల్లో ప్రజల, మనసును ప్రజల దృష్టిని మలిచేందుకే రాజ్యాంగ 130 చట్ట సవరణ బిల్లును ముందుకు తీసుకొచ్చిందని తీవ్రంగా విమర్శించారు.ముందస్తుగా నేర చరిత్ర కలిగిన రాజకీయ నాయకులు ఎన్నికల్లో పోటీ చేయడానికి అవకాశం లేదని చట్టాన్ని సవరించి కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు.90 రోజులు జైల్లో గడిపి ప్రధాన క్రిమినల్ కేసులలో ముద్దాయిగా ఉన్న ప్రస్తుత కేంద్ర మంత్రి అమిత్ షా 130వ చట్ట సవరణ బిల్లును కేంద్రంలో ప్రవేశపెట్టడం చూడ్డానికి విడ్డూరంగా ఉందన్నారు. చెప్పేటోనికి సోయి లేకున్నా యూనిటోనికి ఇజ్జత్ ఉండాలిగా అన్నట్టుగా కేంద్ర పార్లమెంటులో ప్రవేశపెడుతున్న బిల్లు సుదీర్ఘంగా చర్చలు జరగాలన్నారు.దేశవ్యాప్తంగా అవినీతి ధనిక సీఎంలలో ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు నంబర్ వన్ స్థానంలో ఉన్నాడని అరాచకంగా క్రిమినల్ కేసులు మోస్తున్న నేరచరిత్ర కలిగిన రాజకీయ నాయకులలో దేశవ్యాప్తంగా మూడో స్థానంలో ఉన్నాడని తీవ్రంగా విమర్శించారు.ప్రస్తుతం కూటమి ప్రభుత్వం కేంద్రంలో బిజెపికి మద్దతు ఇవ్వగానే కూటమి ప్రభుత్వ మోసాలన్నీ మాయమైపోయి వాషింగ్ మిషన్ లో వేసిన బట్టలు ఉతకగా ఎంత తెల్లగా మారిపోతాయో రాజకీయాల్లో కూటమి ప్రభుత్వం అంతటి నిజాయితీ ముద్రను కేంద్ర ప్రభుత్వం ద్వారా వేసుకుంటుందన్నారు.ఒకవైపు ఆంధ్ర ప్రజలు అరిగోసపడి ప్రాణాలు కోల్పోతుంటే ప్రభుత్వం అవినీతి రొంపిలో పడి రాజ్యమేలుతుందన్నారు.ప్రస్తుతం దేశవ్యాప్తంగా ముందుకు వచ్చిన రాజ్యాంగ 130వ సవరణ బిల్లు రాజకీయ కక్షలో భాగంగా అక్రమంగా కేసులు కట్టేందుకే ముందుకు తీసుకొచ్చారని దేశంలో బిజెపేతర ప్రభుత్వాలపై అక్రమంగా కేసులు కట్టి ప్రభుత్వాలను కూల్చేందుకు ఇట్టి సవరణ చట్టాన్ని ఆయుధంగా వాడుకోవడం కోసం మోసపూరితమైన కుట్రపూరితమైన చట్టాన్ని చేతుల్లోనికి తీసుకుంటున్నారన్నారు.దేశంలో ఎన్నికల నియమావళి గాడి తప్పిందని ప్రజలంతా నెత్తి నోరు మొత్తుకుంటుంటే కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వాలను కూలదోల్చే పనిలో పూర్తిగా నిమగ్నమైనట్లు ఉందన్నారు.ఢిల్లీ లిక్కర్ కేసు పెద్ద బూటకం అని తెలిసినప్పటికిని అప్రజాస్వామికంగా ఎన్నికల ముందు ఈడీ కేసులు కట్టించి దాడులు చేయించి ప్రభుత్వాలను మానసికంగా వేధించి ఉన్న ప్రభుత్వాలనుకూలదోసి ప్రజాస్వామ్య విధ్వాంసాలను సృష్టించాలనుకోవడం దేశ రాజకీయాలను ప్రమాదంలోనికి నెట్టేస్తున్నాయన్నారు.దేశ రాజకీయాలను పాలించాలనే ఆశ ఉండొచ్చు గాని దేశ రాజకీయాలను శాసించాలనే దుర్బుద్ధి ఎన్నటికీ పనికిరాదన్నారు.న్యాయస్థానాలకు,చట్టాలకు దేశవ్యాప్తంగా ఒక ప్రత్యేకమైన గౌరవం ఉండేదన్నారు.రాజకీయాల స్వార్థ ప్రయోజనాల దృష్ట్యా న్యాయస్థానాలు చట్టాలు పూర్తిగా పలచనవుతున్నాయన్నారు.ప్రభుత్వాల ఆధిపత్యం కోసం న్యాయస్థానాలను చట్టాలను సైతం పావులుగా వాడుకునే దుస్థితికి దేశ రాజకీయాలను దిగజారుస్తున్నారన్నారు.కేవలం గుజరాత్ రాష్ట్రం కోసం ఎన్ని లక్షల కోట్ల రూపాయలను అప్పనంగా దోచి పెట్టారు దేశ ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు.తరాలు మారుతున్న ప్రజల తలరాతలు మారకపోవడానికి బలమైన కారణం రాజకీయ నాయకుల స్వార్థ ప్రయోజనాలు స్వప్రోయోజనాలు సొంత ఆస్తుల సంపాదనలు పెంపొందించుకోవడానికి రాజకీయాలను ఉపయోగించుకుంటున్నారన్నారు.ప్రజలను బాగుపరుస్తూ ప్రజల బ్రతుకులు మెరుగుపరచాల్సిన ప్రజాప్రతినిధులారా రాజకీయ నాయకులారా మీరంతా ప్రజలకు ఎలాగు ఉపయోగపడరని దేశ ప్రజలు నిర్ధారించుకున్నారు కనీసం న్యాయస్థానాలను చట్టాలనైన వాళ్ల వాళ్ల పరిధిలో పేద ప్రజలకు అండగా నిలువనివ్వండని డిమాండ్ చేశారు.చేసే పనిలో మంచి లేనప్పుడు ప్రజలకు ఉపయోగ ఎలా జరుగుతుందో దేశ రాజకీయ నాయకులు గమనించాలన్నారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న చట్టాలను దేశ ప్రజలు గమనించటం లేదని అనుకోవడం అనాలోచిత నిర్ణయంల భావించాలన్నారు.దేశ ప్రజలు దెబ్బ కొడితే తిరుగు ఉండదని ఇకనైనా గమనించాలన్నారు.దేశానికి ఉపయోగపడే చట్టాలను తీసుకురావాలి గాని రాజకీయాన్ని మెరుగుపరచుకోవడం కోసం భారత రాజ్యాంగంలోని అంశాలను చట్ట సవరణలుగా మారుస్తూ రాజ్యాంగాన్ని ఖూనీ చేయొద్దన్నారు.భారతదేశరూపురేఖల్ని భారత దేశ ప్రజల జీవన విధానాన్ని కట్టుదిట్టమైన భద్రతలో పెట్టిన భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి రాజకీయ నాయకునిపై ఉందన్నారు.ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఒక్కరే భారత రాజ్యాంగం కోసం.

## కార్మిక శాఖ మంత్రిది కమ్మని మనసు



హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)

ప్రజా సేవకు ప్రాధాన్యతనిస్తూ ప్రజల సంక్షేమం కొరకు పని చేసే మంత్రులను కలవడం శుభ సంతోషమని జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివ అన్నారు.సోమవారం తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు.ఎంతో ఉన్నతమైన మనస్తత్వంతో మంత్రి వివేక్ వెంకటస్వామి కార్మిక శాఖను ఎంచుకోవడం శ్రమజీవుల పట్ల తన తండ్రి ఆశయాన్ని నెరవేరుస్తున్నట్లుగా కనిపిస్తుంది.కార్మికుల సంక్షేమం కొరకు కార్మికుల అభివృద్ధి కొరకు తన సొంత నిధులను సైతం ఖర్చు చేయగల సమర్థుడు, సమర్థవంతమైన ప్రజానాయకునిగా కార్మిక శాఖ మంత్రిగా ఎనలేని గొప్ప పేరును తెచ్చుకోవాలని తన తండ్రి స్థాయి వలె అందరి మన్ననలను పొందుకోవాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు,ప్రజల సమస్యల పరిష్కారంపై పలు అంశాలపై చర్చలు జరిగాయి. మంత్రివర్యులు ప్రజల కోసం అంకితభావంతో పనిచేస్తూ, తెలంగాణలో సమానత్వం %-% సామాజిక న్యాయాన్ని స్థిరపరిచే దిశగా కృషి చేస్తున్నారని నాయకులు అభినందించారు.మంత్రివర్యులకు గౌరవ సూచకంగా శాలువా కప్పి సన్మానం చేయడం జరిగింది."ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి చేసే నాయకత్వం సమాజానికి ప్రేరణ"అని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## సీఎం ప్రధాన పిఆర్ఓ దూర దృష్టి గల అధికారి





**ప్రజల ఆలోచన విధానాన్ని అమలుపరిచే విధంగా చూస్తున్నారు**

**అన్ని కార్యక్రమాలను సమన్వయ పరచడం అంతా సులభం కాదు**

**ఏరి కోరి తెచ్చుకున్న సిపిఆర్ఓ ముఖ్యమంత్రి పరువును పెంచుతున్నారు**

**అన్నీ తానై దగ్గరుండి చూసుకుంటున్నారు**

**ఐఏఎస్ హెూదాకు గౌరవంగా ముందుకు సాగుతున్నారు**

**ముఖ్యమంత్రి సిపిఆర్ఓ మల్సూర్ ను మర్యాదపూర్వక కలసిన డాక్టర్ బరిగెల శివ**

హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)

సమాజం పట్ల పరమైన అనుభవం కలిగిన అధికారిని తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి ప్రధాన పిఆర్ఓ గా నియమించడం వీఆర్వో పదవికే గౌరవం తెచ్చేలా ఉందని డాక్టర్ బరిగెల శివ కొనియాడారు.జై భీమ్ సంస్థల వ్యవస్థాపకులు,చైర్మన్ డాక్టర్ బరిగెల శివ తెలంగాణ రాష్ట్ర సోమవారం తెలంగాణ సచివాలయంలో ముఖ్యమంత్రి సిపిఆర్ఓ మల్సూర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు సంకేతంగా మొక్కను అందజేసి గౌరవాన్ని తెలియజేశారు. ఈ ఆత్మీయ భేటీ సందర్భంలో సమాజ సేవ,సంక్షేమ కార్యక్రమాలు,ప్రజా సమస్యల పరిష్కారం కోసం పరస్పర చర్చలు జరిగాయి. డాక్టర్ బరిగెల శివ మాట్లాడుతూ "పెరుగుతున్న కాలుష్యం మధ్య ప్రతి మొక్క భవిష్యత్తు తరాల ప్రాణాధారం.సమాజ శ్రేయస్సు కోసం ప్రభుత్వ వ్యవస్థలతో జై భీమ్ సంస్థలు ఎల్లప్పుడూ భుజంతో భుజం కలిపి ముందుకు సాగుతాయి" అని పేర్కొన్నారు. ఈ స్నేహపూర్వక సమావేశం, ప్రజల పట్ల నిబద్ధతకు, పచ్చని భవిష్యత్తు నిర్మాణానికి ప్రతీకగా నిలిచింది.ముఖ్యమంత్రి ప్రధాన పిఆర్ఓది ప్రజాసేవ పట్ల అపారమైన అనుభవం కలిగిన అధికారిగా గుర్తింపును పొందినారని అభినందించారు.ముఖ్యమంత్రి ప్రతీ కార్యక్రమాన్ని ఉన్నతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషిస్తూ ముఖ్యమంత్రి బాగోగులతో పాటు సమాజాన్ని క్షేత్రస్థాయిలో పర్యావేక్షిస్తూ ముఖ్యమంత్రి కార్యాలయం నుండి ప్రతిరోజు తెలంగాణ సమాజానికి కావలసిన సమాచారాన్ని సందేశాలను ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యక్రమాలను ఎప్పటికప్పుడు తెలియజేస్తూ ప్రజల మన్ననలను పొందుతున్నారన్నారు.రానున్న కాలంలో ప్రభుత్వానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిపెట్టే విధంగా సీఎం కార్యక్రమాలను ఉన్నతమైన రీతిలో ప్రజలకు చేరవేయాలని తద్వారా ప్రజలకు అధిక సేవలు అందించబడే విధంగా దోహదపడాలని ఆకాంక్షించారు.

## రాయపర్తి రాజకీయాల్లో బాంబు పేలింది



రాయపర్తి (జై భీమ్ న్యూస్)

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అత్యంత విశ్వసనీయ అనుచరుడు, రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరికకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, పాలకుర్తి ఇన్చార్జి తో జరిగిన రహస్య చర్చలు తుది దశకు చేరగా,చేరిక ముహూర్తం ఖరారైనట్లు సమాచారం. దశాబ్దాలుగా బిఆర్ఎస్ కోసం కష్టపడిన అనుచరులు ఒక్కొక్కరుగా పార్టీకి గుడ్‌బై చెప్పడం ఎర్రబెల్లి శిబిరానికి పెద్ద షాక్‌గా మారింది. రాయపర్తిలోనే కాకుండా మొత్తం పాలకుర్తి నియోజకవర్గంలో బిఆర్ఎస్ భవిష్యత్తుపై ప్రశ్నార్థక చిహ్నాం పెడుతున్న ఈ పరిణామం, పార్టీ క్యాడర్‌లో భయాందోళనలు సృష్టిస్తోంది.

## ప్రజల స్వరం - సమాజ మార్పు దిశగా జై భీమ్ టీవీ

**అణగారిన వర్గాల కష్టాలు, హక్కుల కోసం గళమెత్తిన ఒక గొంతు**

**అవకాశాలు లేని వారికీ వెలుగునిచ్చిన ఒక దీపం**

**అది జై భీమ్ టీవీ,అది డాక్టర్ బరిగెల శివ!**



హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

జర్నలిజం అంటే కేవలం వార్తలు చెప్పడమే కాదు, సమాజాన్ని మేల్కొలిపే శక్తి అని నిరూపించిన వ్యక్తి డాక్టర్ బరిగెల శివ.అంబేద్కర్ ఆలోచనలను ఆచరణలో దింపి,సమానత్వం కోసం పోరాడే మానవతా వాది ఆయన.

జై భీమ్ టీవీ ప్రత్యేకత

ప్రతి బలహీన వర్గానికి న్యాయం చేసే వేదిక

అణగారిన వారి ఆవేదనలను దేశానికి వినిపించే కంఠధ్వని

యువతకు దారిచూపే మార్గదర్శి

"సమాజ మార్పు కోసం మీడియా ఒక విప్లవాత్మక ఆయుధం" అనే ధ్యేయంతో, డాక్టర్ బరిగెల శివ స్థాపించిన జై భీమ్ టీవీ,నేడు కోట్లాది మందికి సమానత్వ దీపం గా వెలుగుతోంది.

ఆయన ప్రయాణం కష్టాలనుంచి కీర్తికి, అన్యాయం నుంచి న్యాయానికి.

ఆయన స్వప్నం - ప్రతి ఇంటిలో అంబేద్కర్ దీపం వెలగడం.

ఆయన ప్రేరణ - "జై భీమ్" అనే నినాదం ప్రజల హృదయంలో మార్మోగడం.

జై భీమ్ టీవీ కేవలం ఛానల్ కాదు,అది ఒక ఉద్యమం. డాక్టర్ బరిగెల శివ కేవలం జర్నలిస్టు కాదు,సమాజానికి ఒక దిశ చూపిన మహానుభావుడు.

# ప్రజా ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద





**జై భీమ్ న్యూస్ వరంగల్**

ప్రజా ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు సమర్పించిన వినతులను కలెక్టర్ స్వయంగా స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా శాఖల అధికారులకు అందజేశారు. నేటి ప్రజావాణి కార్యక్రమానికి 151 ఫిర్యాదులు రాగా, అధికంగా రెవెన్యూ సమస్యలు 58, జిడబ్ల్యు ఎంసీ 30, గృహ నిర్మాణ శాఖ 12, సహకార శాఖ 7, పౌర సరఫరాల శాఖ 5, ఇతర శాఖలకు సంబంధించిన 39 ఫిర్యాదులు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగు తుందన్నారు. అర్జీలకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటవెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా ఫిర్యాదులను సంబంధిత అధికారులు పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు మానవీయ కోణంలో పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను సూచించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఫిర్యాదుదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్‌లు సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఎఓ అనురాధ, డిబిసిడిఓ పుష్పలత, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్లు, సెక్షన్ సూపరింటెండెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ ఫుల్ మారథాన్‌లో మెరిసిన నాగర్‌కర్నూల్ హెడ్ కానిస్టేబుల్ వీ. సత్యనారాయణ



**హైదరాబాద్(జై భీమ్ న్యూస్)**

నాగర్‌కర్నూల్ జిల్లా మల్టీ జోన్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ వీ. సత్యనారాయణ (2784) ఆదివారం నిర్వహించిన హైదరాబాద్ ఫుల్ మారథాన్ (42 కిలోమీటర్లు) లో ప్రతిభ కనబరిచి అందరి ప్రశంసలు అందుకున్నారు. ఇది ఆయనకు ఇప్పటికే నాలుగోసారి పాస్‌పోర్ట్ ఫుల్ మారథాన్ గౌరవం కావడం విశేషం.విధులు నిర్వర్తించ డంలోనే కాకుండా, క్రీడలలోనూ సమాన ప్రతిభ చూపుతున్న సత్యనారాయణ, పోలీసు సిబ్బందికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ సందర్భంగా ఐజీపీ తస్వీర్ ఇక్బాల్ ఆయనకు అభినందనలు తెలియజేశారు. క్రమశిక్షణ,పట్టుదలతో శారీరక దృఢత్వాన్ని సాధించవచ్చని హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ యువతకు సందేశం ఇచ్చారు.

## మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడుదాం

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**





**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాల తయారీలో కృత్రిమ రంగులు, రసాయనాల వినియోగం వల్ల జల వనరులు, కాలుష్యానికి గురవుతాయాని, అందుచేత కృత్రిమ రంగులు, రసాయనాలతో చేసిన విగ్రహాలను మానివేసి మట్టితో చేసిన విగ్రహాలను పూజించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో పర్యావరణం పట్ల ప్రజల్ని చైతన్యపరిచే విధంగా గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మట్టి గణపతులను ప్రతిష్టించి పూజిద్దాం అనే నినాదంతో రూపొందించిన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వినాయక విగ్రహాల పంపిణి కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అధికారులు ప్రారంబించారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ వినాయక చవితి పండుగ సందర్భంగా మట్టి వినాయకులను పూజించి పర్యావరణ పరిరక్షించాలని తెలిపారు. అలాగే తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రతి జిల్లాకు 2000 వేల మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నారని పేర్కొన్నారు. మట్టి వినాయకులను పూజించి పర్యావరణ పరిరక్షణ కృషి చేయాలని చెరువులను కలుషితం కాకుండా కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి , జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ సునీత, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఏసిబి వలలో వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జై భీమ్ న్యూస్**

వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నర్సింహారావు ఓ ఫర్టిలైజర్ షాప్ యజమాని నుండీ రూ 25 వేలు తీసుకుంటూ ఏసీబీ కి పట్టుబడ్డాడు. యూరియా అమ్మకాల కోసం షో కాజ్ నోటీసు ఇచ్చి దాన్ని ఉపాసంహరించుకునేందుకు రూ 25 వేలు తన కార్యాలయం విద్యానగర్ లో తీసుకుంటు ఉండగా ఏసీబీ డిఎస్పీ వై. రమేష్ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.

## హౌస్ హోల్డర్ పైన ఇంటి యజమాని పేరు నమోదుతో పాటు రెవెన్యూ పట్టా ఇచ్చేంతవరకు ఉద్యమిస్తాం

**మంద సంపత్ సిపిఎం హనుమకొండ జిల్లా కమిటీ డిమాండ్**



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

31వ డివిజన్ మహాత్మ జ్యోతిరావు పూలే నగర్ కాలనీవాసుల సమస్యలపై సి.పి.ఎం. హనుమకొండ సౌత్ మండల నాయకులు దూడపాక రాజేందర్ ఆధ్వర్యంలో సర్వే బృందంతో సమస్యల వెలికితీత కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి సి.పి.ఎం హనుమకొండ జిల్లా కమిటీ సభ్యులు మంద సంపత్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ 2009 సంవత్సరంలో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం భూ పోరాటంలో భాగంగా 964, 965, 966 సర్వే నంబర్ గల ప్రభుత్వ భూమిలో ఇల్లు లేని నిరుపేదలను సమీకరించి పక్క ఇల్లు నిర్మించుకొని అక్కడనే గత 15 సంవత్సరాలుగా వారి యొక్క జీవితాలను కొనసాగిస్తున్నారు వ్యక్తిగతమైన ఆర్థిక వనరులను సమకూర్చుకొని మంచినీరు, కరెంటు, సౌకర్యం కల్పించుకొని ఇంటి నెంబర్ తీసుకొని ఇంటి పన్ను నల్ల పన్ను నగరపాలక సంస్థకు చెల్లిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాల అన్నింటిని అర్హులుగా ఉండి ఓటు హక్కు, ఆధార్, రేషన్, దారిద్రియ రేఖకు దిగువగా ఉన్న ప్రజలందరూ కులాలకి, మతాలకి అతీతంగా రోజువారి కూలీలుగా జీవిస్తున్నారు. కానీ అక్కడ ఉన్న ప్రజల ఓటు హక్కును ఉపయోగించుకుంటున్నారు తప్ప వారికి కావలసిన మౌలిక సదుపాయాలని కల్పించడం లేదని ఆయన డిమాండ్ చేశారు ఇప్పటికైనా రోడ్లు ,డ్రైనేజీ, మంచినీటి రూపాయి నల్ల కనెక్షన్ సమస్యల పరిష్కారం కోసం నగరపాలక సంస్థ అధికార యంత్రాంగం చర్యలు చేపట్టాలని లేనియెడల ఆందోళన పోరాటాలకు పిలుపునిస్తామని ఆయన డిమాండ్ చేశారు ఈ యొక్క స్థానిక సమస్యల సర్వే కార్యక్రమంలో గుమ్మడి రాజు సుధాకర్, ఎండి మై బెల్లీ, హరికృష్ణ,ఎండి రజియా, అఖిల,సునీత, నాగమణి, రేణుక, స్వప్న, స్వరూప, లక్ష్మి, వినోద, తదితరులతోపాటు సుమారుగ వంద మంది పాల్గొన్నారు.

## కాకతీయ విశ్వవిద్యాలయంలో బి.పి. మండల్ 107 వ జయంతి

**కేయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, విశ్వవిద్యాలయ బి.సి. సెల్ సంచాలకులు డాక్టర్ సతీష్**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



ఐక్యత తోనే అవకాశాలు సాధ్యం అని కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం అన్నారు, విశ్వవిద్యాలయ బి.సి. సెల్ సంచాలకులు డాక్టర్ సతీష్ అద్వర్యం లో, ఆడిటోరియంలోని సెల్ ప్రాంగణం లో రిజర్వేషన్ ల పితామహుడు బిందేశ్వర్ ప్రసాద్ (బి. పి.మండల్) 107వ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో బి.పి.మండల్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు, విద్యార్థులలో సామాజిక స్పృహ ఉండాలి అన్నారు, ఆయన ను, అయన ఆలోచనలను ఆదర్శంగా తీసుకోవాలి అన్నారు, ఈ కార్యక్రమం లో పాలక మండలి సభ్యులు డాక్టర్ చిర్రా రాజు, సోషియాలజీ విభాగ అధిపతి డాక్టర్ డాక్టర్ కే. అయిలయ్య, ఎం.స్వర్ణలత, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగ అధిపతి డాక్టర్ ఆకుతోట శ్రీనివాసులు, పొలిటికల్ సైన్సు విభాగ అధిపతి డాక్టర్ ఎస్. వెంకటయ్య, డాక్టర్ జి.కృష్ణయ్య, డాక్టర్ శేషు, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ ఫిరోజ్ తో పాటు పలువురు బి.పి.మండల్ జీవిత చరిత్ర ను తెలియచేసారు.

## మట్టి విగ్రహాలనే పూజించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**
**అధికారులకు మట్టి గణపతుల పంపిణీ చేసిన కలెక్టర్**
**మట్టి గణపతి విగ్రహాలను పూజించాలనే పోస్టర్లు ఆవిష్కరణ**





**జై భీమ్ న్యూస్ వరంగల్**

నవరాత్రి ఉత్సవాల్లో మట్టి విగ్రహాలనే పూజించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. కలెక్టరేట్లో సోమవారం మట్టి గణపతి విగ్రహాలను పూజించాలనే పోస్టర్ను ఆవిష్కరించి, అధికారులకు, ఉద్యోగులకు మట్టి గణపతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పర్యావరణానికి అనుకూలమైన మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకుని పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. అవగాహన కార్యక్రమంలో భాగంగా బస్ స్టాపులు, జనసంచారం ఎక్కువగా ఉన్న ప్రదేశాలలో వాల్ పోస్టర్లను ప్రదర్శన చేయాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమంలో భాగంగా 8 అంగుళాల మట్టి గణపతులను అందించి పర్యావరణం పై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి నిర్వహిస్తున్నదని కలెక్టర్ తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, ఇతర రసాయనిక రంగులతో రూపొందించిన విగ్రహాల కారణంగా జల వనరులు కలుషితం అయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రజలందరూ మట్టి గణపతులను ప్రతిష్టించి, పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని పిలుపునిచ్చారు. తెలంగా కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో రెండు వేల మట్టి గణపతులను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్‌లు సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, కాలుష్య నియంత్రణ మండలి ఈ. ఈ సునీత, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాముడిని ఎగతాళి చేసిన చరిత్ర కాంగ్రెస్‌ది

**కరీంనగర్,ఆగస్ట్25(జై భీమ్ న్యూస్):**

కాంగ్రెస్ పార్టీ ఎప్పటినుంచో శ్రీరాముడి పేరును ఎగతాళి చేస్తూ వస్తోందని, రాముడి పట్ల వారికి గౌరవం లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర విమర్శలు చేశారు. సోమవారం బండి సంజయ్ మాట్లాడుతూ – రామ సేతు కేసులో సుప్రీం కోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిన పార్టీ కాంగ్రెస్‌నే. దశాబ్దాల పాటు– రామ మందిర తలుపులు మూసి వేసింది కూడా కాంగ్రెస్‌నే అన్నారు. రాహుల్ గాంధీ ఒకప్పుడు 'రామ్ మందిర ఉద్యమం ఓడిపోయింది' అని వ్యాఖ్యానించలేదా? హిందువులను 'హింసాత్మకులు' అని అన్నది కాంగ్రెస్‌నే అని గుర్తుచేశారు. రామ్ మందిర ప్రాణ ప్రతిష్ఠకి కూడా హాజరుకావడానికి నిరాకరించింది అదే పార్టీ అని ఆరోపించారు. ఇక ఇప్పుడు రాముని పేరు ప్రస్తావిస్తున్న బీజేపీని కాంగ్రెస్ ఎగతాళి చేస్తోందని, ఇది వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనమని బండి సంజయ్ పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు రాముని అవమానించడం అలవాటే. కానీ బీజేపీకి రాముడు అంటే ప్రాణం, విశ్వాసం.

జై భీమ్ POWER OF PEOPLE

# ధర్మస్థలి సంఘటనలపై సుప్రీంకోర్టు న్యాయమూర్తిచే విచారణ జరిపించాలి

ప్రజా సంఘాల డిమాండ్



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కర్ణాటకలోని ధర్మస్థలి లో జరుగుతున్న సంఘటనలపై సుప్రీంకోర్టు సుమోటో గా స్వీకరించి విచారించాలని పలు ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. హనుమకొండలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజా సంఘాల నాయకులు నిరసన కార్యక్రమం చేశారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. చైతన్య మహిళా సంఘం జిల్లా కన్వీనర్ చంద్రకళ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కో కన్వీనర్ రాధ ఐద్వా రాష్ట్ర నాయకురాలు నలిగంటి రత్నమాల సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, గ్రేటర్ వరంగల్ కార్యదర్శి రాచర్ల బాలరాజు సి ఎల్ సి నాయకులు జయంత్ డిటిఎఫ్ నాయకులు ఉప్పలయ్య తదితరులు మాట్లాడుతూ సిట్ విచారణలో ధర్మస్థలి ప్రాంతంలో తను వందలాది శవాలను పాతిపెట్టాలని చెప్పిన శానిట శానిటరీ కార్మికుడు తన వాంగ్మూలాని వెనక్కి తీసుకోవడం ఇంకా ఆయనపై ఒత్తిడి కారణంగానే జరిగిందని వారు ఆరోపించారు.ఇది, అక్కడి బిజెపి ఎంపీ ప్రమేయంతోనే జరిగిందని వారు అన్నారు కేసును తప్పుదోవ పట్టించడానికి కార్మికుని అరెస్ట్ చేశారని వాస్తవానికి ఆ ప్రాంతంలో జరిగిన తవ్వకాల్లో మహిళల అస్తిపంజరాలు దొరికాయని అమ్మాయిల మిస్సింగ్ సంఘటనలు అసహజ మరణాలు కిడ్నాప్ హత్యలు అత్యాచారాలు అనేకం జరిగాయని ఇది ఇది దేశ ప్రజలకు మొత్తంగా తెలిసినదే అన్నారు. 1979 వేదవల్లి సంఘటన నుండి 2014 వరకు ధర్మస్థల ఆలయ ప్రాంతంలో జరిగిన మహిళల హత్యల గురించి నిజాలు బయటపడితే ఆలయ పూజారిపై చర్యలు తప్పవనే భయం తోటే కేసును మూసేయాలని చూస్తున్నారని అన్నారు జి పి ఆర్ సాంకేతిక పరిణ పరిజ్ఞానంతో తవ్వకాలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఎంఎస్ నాయకురాలు అనిత సైంటిఫిక్ స్టడీ ఫోరం నాయకులు చార్వాక పి డి ఎస్ యు, జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ డి ఎస్ ఏ కో కన్వీనర్ శివ తదితరులు పాల్గొన్నారు.

## ఓయూకు వచ్చే నైతిక హక్కు సీఎం రేవంత్ రెడ్డికి లేదు

కేయూ బిఆర్ఎస్వి, జాగృతి నాయకుల మండిపాటు..



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

అధికారంలోకి వచ్చి రెండేండ్లు కావస్తున్నా కనీసం ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వకుండా ఏ మొహం పెట్టుకుని ఉస్మానియా గడ్డకు వస్తున్నావని నిప్పులు చెరిగిన విద్యార్థి నాయకులు యూనివర్సిటీ బిఆర్ఎస్వీ ఇంచార్జి డా. జెట్టి రాజేందర్, జాగృతి జిల్లా అధ్యక్షులు డా. శ్రీశైలం, బిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కలకోట్ల సుమన్.. నిర్బంధాల నడుమ చేసే పాలన మీ ప్రభుత్వ వినాశనానికే అంటూ హితబోధ.. అధికారం కోసం యువతను రెచ్చగొట్టి, గద్దెనెక్కినంక రాష్ట్రంలోని నిరుద్యోగ యువతను నయవంచన చేసిన వంచకుడు రేవంత్ రెడ్డి. ఆనాడు ముఖ్యమంత్రి హెూదాలో కేసిఆర్ ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థుల కోసం హాస్టళ్ల నిర్మాణం కోసం శంకుస్థాపన చేస్తే.. ఈనాడు ముఖ్యమంత్రిగా ప్రారంభం కోసం రావడం తప్పా ఉస్మానియాకు చేసిందేమీ లేదు. విద్యకు బడ్జెట్ కేటాయింపులు 15 శాతానికి పంచుతానన్న హామీ అమలు చేయకుండా, విశ్వవిద్యాలయల అభివృద్ధికి నిధులు కేటాయించకుండా కేవలం మాటలతో కాలయాపన చేయడం తప్పా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన ఒక్క మంచి పని లేదని వారు విమర్శించారు. అధికారం కోసం 420 హామీలు ఇచ్చి, నిరుద్యోగులను మోసం చేసి, సీఎం నిర్బంధాల నడుమ ఉస్మానియా యూనివర్సిటీని సందర్శిస్తూ.. ఓయు విద్యార్థి నాయకులను ముందస్తు అరెస్టులు చేయడం దారుణమని ఖండించారు.. తప్పకుండా విజ్ఞులైన తెలంగాణ విద్యార్థులు, సమాజం ఈ దగాకోరు పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని వారు అన్నారు..

## తెలంగాణ అంటేనే త్యాగాలు పోరాటాలు

సంగిశెట్టి క్రిస్టఫర్ టి యు జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



**జై భీమ్ న్యూస్' చౌటుప్పల్**

తెలంగాణ అంటేనే త్యాగాలు పోరాటాలు అని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంఘీశెట్టి క్రిస్టఫర్ అన్నారు ఆయన సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అనేక పోరాటాల తోటి త్యాగాలతోటి జైలు నిర్బంధాలను లెక్కచేయకుండా రబ్బర్ బుల్లెట్లను లెక్కచేయకుండా రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమకారులను నేటి వరకు గుర్తించకపోవడం దారుణమని ఆయన అన్నారు జార?ండ్ తరహాలో ఉద్యమకారులను గుర్తించాలని ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా వెంటనే గుర్తింపు ప్రక్రియ వేగవంతం చేయాలని హామీ లో భాగంగా ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలముతో పాటు 30 వేల రూపాయల పెన్షన్ ఇంటి స్థలాలు హెల్త్ కార్డు ఇచ్చి వెంటనే హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## ప్రజావాణి అర్జీలను పెండింగ్ లో ఉంచొద్దు

హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వినతులను స్వీకరించిన జిల్లా కలెక్టర్





**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను పెండింగ్ లో ఉండకుండా, వాటిని త్వరగా పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రజలు జిల్లా కలెక్టర్ కు అర్జీలను అందించారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు తమ అభిప్రాయాలను, సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి సంబంధిత శాఖల అధికారులను అర్జీలను త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు చెప్పిన అభిప్రాయాలను కలెక్టర్ వింటూ వినతి పత్రాల్లోని అంశాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 177 అర్జీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఆర్ఓ వై వి గణేష్, డిఆర్డిఓ మేన శీను, హనుమకొండ పరకాల ఆర్డివోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కె.నారాయణ, ముఖ్య ప్రణాళిక అధికారి సత్యనారాయణ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసిల్దార్లు పాల్గొన్నారు.

## లారీ డ్రైవర్ నిర్లక్ష్యం

చేవెళ్ల : సిమెంట్ లారీ డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల ద్విచక్ర వాహనంపై వెళ్తున్న తండ్రీకుమార్తె మృతి చెందారు. ఈ ఘటన చేవెళ్లలో సోమవారం సాయంత్రం చోటు–చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వికారాబాద్ జిల్లా కోట్‌పల్లి మండలం బీరెల్లి గ్రామానికి చెందిన తాండ్ర రవీందర్(32) కుమార్తె కృ(13) మొయినాబాద్ మండలం తోల్కట్ట గ్రామ శివారులోని గురుకుల పాఠశాలలో ఏడో తరగతి చదువుతోంది. సోమవారం సాయంత్రం కుమార్తెను పాఠశాల నుంచి ఇంటికి బైక్‌పై తీసుకెళ్తుండగా పట్టణ కేంద్రంలోని హైదరాబాద్–బీజాపూర్ రహదారిలో ఓ లారీ వచ్చి తాకింది. దీంతో బైక్‌పై ఉన్న రవీందర్, కుమార్తె కృప లారీ చక్రాల కింద పడిపోయారు. దీంతో రవీందర్ అక్కడికక్కడే మృతి చెందగా.. కొన ఊపిరితో ఉన్న కృపను చేవెళ్ల ఆస్పత్రికి తరలించేలోపే ప్రాణాలు కోల్పోయింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## పెండింగ్ లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ నీ వెంటనే విడుదల చేయాలి : ఏబీవీపీ



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కాకతీయ విశ్వవిద్యాలయ శాఖ ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో విశ్వవిద్యాలయ అధ్యక్షుడు ఉబ్బటి హరికృష్ణ మాట్లాడుతూ "తెలంగాణ రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాలుగా ఫీజు రివర్స్మెంట్లు రాక, స్కాలర్షిప్లు రాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురువున్నారు.గతంలో పరిపాలించిన పది సంవత్సరాలుగా ఉన్న ఫామ్ హౌస్ ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తామని చెప్పి ఎలకబెట్టిందేమీ లేదు. ప్రస్తుతం ఉన్న ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వము అదే రీతిలో పాలన సాగించడం చాలా సిగ్గుచేటు. ప్రజా పాలన పేరుతో ప్రజలకు సేవ చేయకుండా ఢిల్లీ పెద్దలకు సద్దులు మోస్తు ఈ ప్రభుత్వం దిగజారిపోయింది. ఈ సంవత్సర రాష్ట్ర బడ్జెట్లో విద్యాశాఖకు 7% కేటాయించి విద్యా వ్యవస్థను అవహేళన చేయడం జరిగింది.ఇటు విడుదల చేయవలసిన 8312 కోట్ల రియంబర్స్మెంట్ బకాయిలను కూడా కనీసం విడుదల చేస్తలేదు. 1200 మంది విద్యార్థుల బలిదానం పైన ఏర్పడిన ఈ తెలంగాణ మళ్లి విద్యార్థుల ఆర్తనాదాలకు కారణం అవుతుంది. చిన్న విద్యా సంస్థల నుండి యునివర్సిటీల వరకు అంతటా విద్యా వ్యవస్థను కూని చేస్తున్నాయి ఈ ప్రభుత్వాలు. ఇకనైనా ఈ ఢిల్లీ పెద్దలకు సద్దులు మోసే ప్రభుత్వం చెల్లించకపోతే, ఏబీవీపీ ఎలాంటి కార్యాచరణకైన సిద్ధంగా ఉన్నది. మళ్లి ఆ ఫామ్ హౌస్ ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పెడుతుంది, తస్మాత్ జాగ్రత్త.. అని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ సెక్రెటరీ జ్ఞానేశ్వర్, జాయింట్ సెక్రటరీ శివంజి విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు రాజ్ కుమార్, ఫణీంద్ర, చరణ్,సంజీవ్ తదితరులు విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ నేత్రదాన పక్షోత్సవాల కరపత్రాలు ఆవిష్కరించిన హన్మకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య

నేత్ర అవయవ శరీర దానాలపై సదాశయ ఫౌండేషన్ చేస్తున్న కృషిని అభినందించిన డిఎంహెచ్ఓ, అడిషనల్ డిఎంహెచ్ఓ




**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

40వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను పురస్కరించుకుని, హన్మకొండ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ అప్పయ్య, అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్ మదన్ మోహన్, అశోక్ రెడ్డి,జిల్లా ఆరోగ్యశాఖ మాస్ మీడియా అధికారి పాల్గొని సదాశయ ఫౌండేషన్ ముద్రించిన కరపత్రాలను, ఫ్లెక్సీ ఆవిష్కరణ చేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సదాశయ ఫౌండేషన్ గత 17 సంవత్సరాలుగా అవయవ శరీర నేత్ర దానాలపై విశేష కృషి చేస్తుండడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు టి.శ్రవణ్ కుమార్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు కె.శంకర్ రావు మాట్లాడుతూ ఇప్పటికి 1530 మంది దాతల నుండి కార్నియాలు సేకరించి 3060 మంది బాధితులకు చూపును ప్రసాదించినామని,152 మంది నుండి పార్థివ దేహాలు సేకరించి వైద్య విద్యా పరిశోధనకు తోడ్పడినామని, బ్రెయిన్ డెడ్ అయిన 90మంది నుండి అవయవాలు సేకరించి పలువురికి పునర్జన్మను ప్రసాదించడం జరిగిందని, 1600పైన అవగాహన సదస్సులు నిర్వహించగా వేలాదిమంది అవయవ శరీర దానానికి ముందుకు వచ్చినారని తెలుపడం జరిగింది. సదాశయ ఫౌండేషన్ ముద్రించిన జీవప్రదాతలు సంచికను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్యకి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు ఆరోగ్య శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

## పోలవరంపై సవాళ్లు మానండి

**భీమవరం,ఆగస్ట్25(జై భీమ్ న్యూస్):**

పోలవరం ప్రాజెక్టుపై చర్చకు సిద్ధమా అని వైకాపా నేత అంబటి రాంబాబు సవాల్ విసరడం సిగ్గుచేటని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. అంబటి ఇరిగేషన్ మంత్రిగా ఐదేళ్ల పాటు పోలవరంను గోదావరిలో కలిపారని అన్నారు. దానిని పూర్తి చేయకుండా దాగుడుమూతలు ఆడారని అన్నారు. అంతేగాక నిధులు దుర్వినియోగం చేశారని అన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. అబద్ధాలు అతికినట్లు– చెప్పడంలో అంబటికి ఆస్కార్ ఇవ్వొచ్చని ఎద్దేవా చేశారు. పోలవరం పూర్తి చేయకుండా ఆయన చేతులెత్తేశారన్నారు. ఇరిగేషన్ మంత్రిగా పనిచేసిన అంబటికి పోలవరం గురించి అర్థం కాలేదని తేలిపోయిందని అన్నారు. మా పార్టీ దిగువ శ్రేణి నేతలకు ఉన్న అవగాహన ఆయనకు లేదు. గత ప్రభుత్వ పాపం వల్లే డయాఫ్రం వాల్ కొట్టుకుపోయింది. ఉనికి కాపాడుకునేందుకే వైకాపా అడ్డదారులు తొక్కుతోందని నిమ్మల రామానాయుడు విమర్శించారు. రేషన్ బియ్యం పక్కాగా అందించడంతో పాటు,పక్కదారి పట్టకుండా స్మార్ట్ కార్డులు పనిచేస్తాయని అన్నారు.

# ర్యాగింగ్‌కు పాల్పడటం చట్టరీత్యా నేరం, ములుగు డి.ఎస్.పి రవీందర్




**ములుగు, జై భీమ్ న్యూస్**

ములుగు జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజ్ విద్యార్థులకు మరియు నర్సింగ్ కాలేజ్ విద్యార్థులతో ర్యాగింగ్ వ్యతిరేక అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి ర్యాగింగ్ వ్యతిరేక అవగాహన కార్యక్రమంలో ములుగు డిఎస్పీ రవీందర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ర్యాగింగ్ చేయడం చట్ట ప్రకారం నేరమని రాగింగ్ అనే భూతాన్ని క్యాంపస్ లోకి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అదేవిధంగా సీనియర్ విద్యార్థులు కొత్తగా వచ్చే జూనియర్ విద్యార్థుల పట్ల సోదర భావంతో కలిగి ఉండి వారితో స్నేహం బంధాన్ని ఏర్పరచుకోవాలని చెప్పడం జరిగింది, అదేవిధంగా ఎవరైనా తోటి విద్యార్థుల పట్ల ర్యాగింగ్ చేసినట్లయితే విద్యా సంస్థ స్థాయిలో క్రమశిక్షణ చర్యలో భాగంగా సస్పెండ్ చేయడం లేదా కాలేజీ నుండి బహిష్కరించడం వారి యొక్క డిగ్రీ క్యాన్సిల్ చేయడం గాని జరుగుతుంది అంతకన్నా తీవ్రమైనదిగా భావించినట్లయితే చట్టపరమైన చర్యలు కూడా తీసుకోబడతాయి అని ఇటీవల రాష్ట్రంలో జరిగిన సంఘటనలు ఉదాహరణగా విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా ఎవరైనా ర్యాగింగ్ చేసినట్లయితే అత్యవసర సమయంలో డయల్ 100 సదుపాయాలు కూడా వినియోగించుకోవాలని ఇట్టి కార్యక్రమంలో ములుగు ఎస్సై సిహెచ్ వెంకటేశ్వర రావు , మరియు మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ . స్వర్ణ కుమారి మేడం మరియు మెడికల్ కళాశాల అధ్యాపక బృందం కూడా పాల్గొనడం జరిగింది.

# పేదరికం ఆటంకం కాదు, కలలే శక్తి అని నిరూపించిన దుర్గం రాజేశ్వరి

**భీమిని జై భీమ్ న్యూస్ :**

తెలంగాణ రాష్ట్రంలోని మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలోని భీమిని మండల కేంద్రానికి సమీపంలోని మల్లీడి గ్రామం రైతు కుటుంబంలో పుట్టి పెరిగిన దుర్గం రాజేశ్వరి ఈ మధ్యకాలంలో ప్రజల దృష్టిని ఆకర్షిస్తోంది. రైతు దంపతులు దుర్గం రాంచందర్ – మల్లక్కల నాలుగవ కుమార్తెగా జన్మించిన రాజేశ్వరి చిన్నప్పటి నుండి పల్లెటూరి జీవనశైలిని దగ్గరగా చూసి పెరిగింది. పగటి వేళల్లో తల్లిదండ్రులకు పొలాల్లో తోడుగా నిలుస్తూ,తన కలల దిశగా అడుగులు వేసింది.

**ఇంస్టాగ్రామ్‌లో తెలుగు మరాఠీ వీడియోలతో ప్రజల మనసులు గెలుచుకున్న ప్రతిభ..**

గ్రామీణ ప్రాంతంలో ఉంటూ కూడా, రాజేశ్వరి తనలోని ప్రతిభను బయటకు తీసుకువచ్చింది. ఇంస్టాగ్రామ్ అనే వేదికను ఉపయోగించి, తెలుగు మరాఠీ భాషల్లో వీడియోలు చేస్తూ ఆమె ఈ మధ్య వైరల్ అవుతోంది. సహజమైన హావభావాలు, తనదైన శైలి, హృదయాన్ని తాకే గానం, నృత్యం ద్వారా ప్రజలను ఆకట్టుకుంటోంది. ఒక్కో వీడియోకు ఎక్కువ వ్యూస్, కామెంట్స్, లైక్స్ రావడం, పంచుకునే వారి సంఖ్య పెరగడం ఆమె ప్రజాదరణకు నిదర్శనం.

**సింగర్, యాక్టర్, డాన్సర్ బహుముఖ ప్రజ్ఞాశాలి రైతు కుమార్తె..**

రాజేశ్వరి కేవలం ఒకే రంగంలో కాకుండా అనేక రంగాల్లో తన ప్రతిభను నిరూపిస్తోంది. గాయనిగా తన స్వరంతో మంత్రముగ్ధులను చేస్తోంది. నటిగా సహజమైన నటనతో హృదయాలను గెలుచుకుంటోంది. నర్తకిగా తన కాళ్ల తాళాలతో మనసులను అలరిస్తోంది. ఒకే వ్యక్తిలో ఇన్ని కళలు కలగలసి ఉండటం ఆమె ప్రతిభకు అద్దం పడుతోంది.

**కుటుంబం, అక్కయ్య, మిత్రుల ప్రోత్సాహమే బలం..**

రాజేశ్వరి విజయం వెనుక ఆమె కృషి మాత్రమే కాదు, కుటుంబం ఇచ్చిన ప్రోత్సాహం కూడా ఉంది. నేను ఈ స్థాయికి రావడానికి నా అక్కయ్య, నా మిత్రులు, నా తల్లిదండ్రులు ఇచ్చిన ధైర్యమే కారణం" అని ఆమె తెలియచేసింది. తల్లిదండ్రులు రైతులు కావడంతో, సాధారణ పరిస్థితుల్లో జీవనం సాగించినా, తమ బిడ్డ కలల కోసం వెనక్కి తగ్గలేదు. అక్కయ్య ఇచ్చిన మద్దతు, మిత్రుల ఆత్మీయత ఇవన్నీ రాజేశ్వరి నడకలో శక్తిని నింపాయి.

**భవిష్యత్‌లో పేదవారికి తోడుగా నిలవాలనే సంకల్పం..**

తన ప్రతిభను ప్రజలకు పరిచయం చేస్తూ ముందుకు సాగుతున్న రాజేశ్వరి, కేవలం తనకోసమే కాదు, సమాజం కోసం కూడా ఏదో చేయాలని సంకల్పించింది. "భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి ఎదిగి, పేదవారికి సహాయం చేయాలి. వాళ్ల కష్టసుఖాల్లో తోడుగా నిలవాలి" అని ఆమె హృదయపూర్వకంగా తెలియజేసింది. రైతు బిడ్డగా పేదరికం కష్టాలు తెలిసిన ఆమె, ఒక రోజు ఆ కష్టాలను తొలగించగల స్థాయికి ఎదగాలని తపనతో ఉంది.

**మల్లీడి గ్రామానికి గర్వకారణం..**

మల్లీడి గ్రామం ఒకప్పుడు ఎవరికీ తెలియక పోయిన ఇప్పుడు ఊరు పేరు సోషల్ మీడియాలో విస్తృతంగా వినిపిస్తోంది. కారణం రాజేశ్వరి.ఆమె ప్రతిభ, పట్టుదల, సాధన ఇప్పుడు గ్రామానికి గర్వకారణం. సాధారణ రైతు కుటుంబంలో పుట్టిన బాలిక కూడా కృషి, నమ్మకం ఉంటే పెద్ద వేదికలపై మెరవగలదని ఆమె నిరూపిస్తోంది.

**గ్రామీణ బాలికలకు స్ఫూర్తి..**

రాజేశ్వరి విజయాలు ఇప్పుడు గ్రామీణ బాలికలకు ఒక స్ఫూర్తి క్రాంతి .కుటుంబ బాధ్యతలతో పాటు తమ కలలను సాధించవచ్చని ఆమె ఉదాహరణ. సోషల్ మీడియా అనే వేదికను సద్వినియోగం చేసుకుంటే, పల్లెటూరి పిల్లలు కూడా ప్రపంచం దృష్టిని ఆకర్షించగలరని ఆమె జీవితం చెబుతోంది.

**రచయితగా కూడా ప్రతిభ చూపుతున్న రాజేశ్వరి..**

దుర్గం రాజేశ్వరి కేవలం సింగర్, యాక్టర్, డాన్సర్ మాత్రమే కాదు. ఆమె ఒక రచయిత కూడా. తనకు తోచిన అనుభవాలను సమాజంలో చూసే నిజాలను కథల రూపంలో రాస్తూ, పాఠకుల హృదయాలను తాకుతోంది. గ్రామీణ జీవితం, పేదరికం, కష్టాలు, కలలు ఇవన్నీ ఆమె రచనల్లో ప్రతిబింబిస్తాయి. తన కలాన్ని ఆయుధంగా చేసుకొని, సమాజానికి మార్పు తీసుకురావాలనే తపన రాజేశ్వరిది.

**రేపటి స్టార్ ఈరోజే వెలిగిన దీపం..**

ఈరోజు చిన్న వీడియోలతో అందరినీ అలరిస్తున్న రాజేశ్వరి, రేపు మరింత పెద్ద వేదికలపై మెరుస్తుందని



నిస్సందేహంగా చెప్పవచ్చు. ప్రతిభ ఉన్న చోటు ఏదీ అడ్డంకి కాలేదని ఆమె జీవితం చెబుతోంది.మొత్తానికి రైతు బిడ్డ కూడా కలలు కనగలదు వాటిని సాధించగలదు సమాజానికి ఆదర్శంగా నిలవగలదు అని నిరూపిస్తూ దుర్గం రాజేశ్వరి మల్లీడి గ్రామానికి గర్వకారణంగా నిలుస్తోంది.



# పిహెచ్డీ సీట్లలో ఎస్సి వర్గీకరణ చట్టం అమలు చేయాలి

**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**

కె.యూ పీహెచ్డీ అడ్మిషన్లలో వర్గీకరణ చట్టం అమలుపై కుట్రలు జరుగుతుంటే మాదిగ ప్రొఫెసర్లు మాట్లాడకుండా మౌనంగా ఉండటం అంటే జాతికి విద్యార్థులకు ద్రోహం చేయడమే కాకతీయ యూనివర్సిటీలోని వివిధ డిపార్ట్మెంట్లలో కేటగిరి-2 పీహెచ్డీ (2025) అడ్మిషన్ల కేటాయింపులో ఎస్సీ వర్గీకరణ చట్టం అమలు చేయకుండా మాదిగ విద్యార్థులకు అన్యాయం చేసేలా కే.యూ అధికారులు కుట్రలు చేస్తున్న తీరును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు మాదిగ ఎంప్లాయ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం కి వినతి పత్రం అందజేయడం జరిగింది. విద్య ఉద్యోగ సంక్షేమ రాజకీయ రంగాలలో మాదిగలు ఉపకులాలు నష్టపోవడం వల్లనే గత మూడు దశాబ్దాలుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సుదీర్ఘంగా ఉద్యమించిన ఫలితంగానే తెలంగాణ రాష్ట్రంలో ఏప్రిల్ 14 నుండి ఎస్సీ వర్గీకరణ చట్టం అమలు జరుగుతుందన్నారు. కె.యూ పీహెచ్డీ నోటిఫికేషన్ ఎస్సి వర్గీకర ఓ.యూ పీహెచ్డీ అడ్మిషన్లలో వర్గీకరణ చట్టం అమలు చేయకుండా ఎందుకు వ్యక్తిగత నిర్ణయాలు తీసుకుంటున్నారని కేయూ అధికారులను ప్రశ్నించారు. కెయూ ఉన్నతాధికారులు తమ వ్యక్తిగత నిర్ణయాలు కాకుండా ఏప్రిల్ 14 నుండి అమల్లోకి వచ్చిన ఎస్సీ వర్గీకరణ చట్టం జి.ఓ. 33 ప్రకారమే అడ్మిషన్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కె.యు అధ్యక్షులు డా. పోడేటి శ్రీనివాస్ మాదిగ ప్రధాన కార్యదర్శి డా. సుజాత మాదిగ ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డా. పుల్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.




## కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ నుండి వరంగల్ బస్టాండ్ వరకు నూతన బస్ సర్వీస్ ను కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో కలసి ప్రారంభించిన పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి




**జై భీమ్ న్యూస్ వరంగల్**

సోమవారం కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ నుండి వరంగల్ బస్టాండ్, వరంగల్ బస్టాండ్ నుండి కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ వరకు ఆర్టీసీ బస్సు సేవలను వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద తో కలిసి పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...వయా ఊకల్ హవేలీ, కోనేమాకుల,ధర్మారం,జాన్ పీర్, వరంగల్ బస్టాండ్ మీదుగా వెళ్తుందని అన్నారు. టెక్స్టైల్ పార్క్లో పనిచేస్తున్న కార్మికులు, సిబ్బందితో పాటు సమీప గ్రామ ప్రజలకు బస్ సర్వీస్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం మహిళల సంక్షేమానికి కృషి చేస్తున్నదని, ఉచిత బస్సు సర్వీస్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రయాణ సౌకర్యాలు మెరుగుపడితేనే పరిశ్రమల అభివృద్ధి వేగవంతమవుతుంది" అన్నారు. ఇండస్ట్రీ విజయవంతం కావాలంటే ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.ప్రజా అవసరాల మేరకు రవాణా శాఖతో చర్చించి బస్ సర్వీస్ ఏర్పాటు చేస్తామని,భవిష్యత్తులో మరిన్ని మార్గాల్లో కొత్త బస్సులను అందించే దిశగా కృషి చేస్తామని అన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, "పారిశ్రామిక అభివృద్ధి కేవలం పరిశ్రమల స్థాపనతో మాత్రమే కాదని, కార్మికుల సంక్షేమంతో కూడిన అభివృద్ధి కావాలని, కార్మికులు ముఖ్యంగా మహిళల ఇబ్బందులు కలుగకుండా, సమయానికి తమ ఉద్యోగ స్థానాలకు చేరుకునేందుకు సరైన రవాణా సౌకర్యం ఉండటం ఎంతో అవసరమని తెలిపారు. కార్మికుల పనివేళల ప్రకారం బస్సు నడపాలని కోరారు. యంగ్ వన్, గణేశా కంపెనీ ప్రతినిధులు కూడా కృషి చేశారని అన్నారు. త్వరలో మరిన్ని ప్రాంతాల నుండి కెఎం టిపి కు బస్సు సేవలు కల్పిస్తామని అన్నారు. ఈ కొత్త ఆర్టీసీ బస్సు సేవలు రోజు ఉదయం, సాయంత్రం వరంగల్ నుండి కెఎంటిపి వరకు, కెఎం టిపి నుండి వరంగల్ బస్టేషన్ వరకు నడుపబడుతుందని అన్నారు. తద్వారా అనేకమంది కార్మికులు ప్రయోజనం పొందనున్నారని తెలిపారు. కార్మికులు ఈ కొత్త సదుపాయంపై ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిజిఐడిసి జోనల్ మేనేజర్ అజ్మీరా స్వామి నాయక్, ఆర్డీఓ సత్య పాల్ రెడ్డి, ఆర్టీసీ డిఎం ధరమ్ సింగ్, యంగ్ వన్, గణేశా మేనేజర్ లు కృష్ణమూర్తి, ఎంవి రెడ్డి, తహసీల్దార్ రియాజుద్దీన్, ఎంపిడిఓ, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి


**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**హనుమకొండలోని ప్రభుత్వ ప్రసూతి వైద్యశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్**



**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

ప్రభుత్వ ప్రసూతి వైద్యశాలలో గర్భిణీలు, బాలింతలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. సోమవారం హనుమకొండ లోని ప్రభుత్వ ప్రసూతి వైద్యశాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి వస్తున్న ఓపి, ఐపీ సేవలు, డెలివరీ కేసుల గురించిన వివరాలను వైద్యాధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. లేబర్ రూమ్ ను పరిశీలించి ఎంతమంది వైద్యులు సిబ్బంది, షిఫ్టుల వారిగా విధులు నిర్వర్తిస్తారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎమర్జెన్సీ కేసులకు ఎలాంటి వైద్య సేవలు అందిస్తారని, డెలివరీ అయిన తర్వాత ఎన్ని రోజులకు డిశ్చార్జ్ చేస్తారని, సెక్షన్ ఆపరేషన్లు, హై రిస్క్ కేసుల ట్రీట్మెంట్ గురించి కలెక్టర్ ఆరా తీశారు. అదేవిధంగా ఎక్స్ రే యూనిట్ ను పరిశీలించారు. పలు వార్డులను సందర్శించి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను గురించి బాలింతలు, గర్భిణీలతో కలెక్టర్ మాట్లాడి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రసూతి ఆసుపత్రికి వచ్చే గర్భిణీలు బాలింతలకు వైద్యులు సిబ్బంది ఎలాంటి ఇబ్బందులు లేకుండా మెరుగైన వైద్య సేవలను అందించాలన్నారు. హై రిస్క్ కేసులకు జాగ్రత్తలు తీసుకుంటూ వైద్య సేవలు అందించాలన్నారు. గర్భిణీలు బాలింతలు పౌష్టిక ఆహారం తీసుకునే విధంగా, ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించేలా వైద్యులు సలహాలు సూచనలు చేయాలన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ డీఎంహెచ్వో డాక్టర్ మదన్ మోహన్ రావు, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, ఇతర వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రొ. కోదండరామ్‌ను మళ్లీ ఎమ్మెల్సీచేస్తాం

**సుప్రీం కోర్టుకు వెళ్లి పదవిని రద్దు చేయించారు**

**ఓయూ పర్యటనలో బిఆర్ఎస్ నేతలపై రేవంత్ ఫైర్**

**హైదరాబాద్,ఆగస్ట్25(జై భీమ్ న్యూస్):**

ప్రొఫెసర్ కోదండరామ్‌ను మరో 15 రోజుల్లో మళ్లీ ఎమ్మెల్సీని చేసి శాసన మండలికి పంపిస్తానని సీఎం రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు. తమ ప్రభుత్వం ప్రొఫెసర్ కోదండరామ్‌ను ఎమ్మెల్సీగా చేసిందని గుర్తు చేశారు. కానీ బీఆర్ఎస్ నేతలు.. సుప్రీంకోర్టు వరకు వెళ్లి ఆయన పదవిని తీయించేశారని విమర్శించారు. ప్రొ. కోదండరామ్ ఎమ్మెల్సీ పదవిని ఊడకొట్టేందుకు రూ. కోట్లు ఖర్చు చేశారంటూ బీఆర్ఎస్ నేతలపై నిప్పులు చెరిగారు. గత పదేళ్లలో యూనివర్సిటీని భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. అయినా.. ఎందుకు అంత శునకానందం మీకు అంటూ.. బీఆర్ఎస్ పార్టీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులు తమ ప్రయోజనాల కోసం చేతులెత్తేసినప్పుడు.. తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లింది ఈ యూనివర్సిటీ-నే అని వివరించారు. మలి దశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంతాచారిది ఉస్మానియా యూనివర్సిటీనే అని తెలిపారు. అలాగే యాదయ్య, ఇషాన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి తదితరులు రాష్ట్ర సాధనలో భాగంగా సమిధలయ్యారని పేర్కొన్నారు. ఎంతో మంది మేధావులను అందించిన ఘనత ఉస్మానియా యూనివర్సిటీదన్నారు. గత పదేళ్ల పాలనలో ఉస్మానియా యూనివర్సిటీని నిర్వీర్యం చేసే కుట్ర జరిగిందంటూ మండిపడ్డారు. ఉస్మానియా యూనివర్సిటీకి పూర్వ వైభవం తీసుకురావాలని తాము ఆలోచన చేశామని చెప్పారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని యూనివర్సిటీలకు వీసీలను నియమించామని గుర్తు చేశారు. చదువుకుని చైతన్యం ఉన్న వారిని వీసీలుగా నియమించామని వివరించారు. అనంతరం క్యాంపస్‌లోని ఠాగూర్ ఆడిటోరియంలో విద్యార్థులను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్సీలు ప్రొ. కోదండరామ్,అమీర్ అలీఖాన్ సభ్యత్వాన్ని సుప్రీంకోర్టు ఇటీవల రద్దు చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరిన తర్వాత.. వీరిద్దరిని గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నియమించారు. అయితే వీరి నియామకాలపై బీఆర్ఎస్ నేత దాసోజ్ శ్రవణ్, సత్యనారాయణలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీలుగా వీరిద్దరి నియామకాన్ని సుప్రీంకోర్టు రద్దు చేసింది. ఈ నేపథ్యంలో మరో 15 రోజుల్లో ప్రొ. కోదండరామ్‌ను ఎమ్మెల్సీని చేసి శాసన మండలికి పంపుతానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# తిరుపతిని మెగాసిటీగా మార్చే యత్నం

**మీడియా సమావేశంలో మంత్రి నారాయణ**

**తిరుపతి,ఆగస్ట్25(జై భీమ్ న్యూస్) :**

తుడా టవర్స్‌ను జూన్ ఆఖరు నాటికి పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఎపి పురపాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు. తిరుపతిని మెగాసిటీగా మార్చేందుకు యత్నిస్తున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వంలో నిర్మాణాల అనుమతి విషయంలో జాగ్రత్తలు తీసుకుంటున్నాం. ఏ రాష్ట్రంలోనూ లేనివిధంగా టౌన్‌ఎ÷-లానింగ్ నిబంధనలను సరళతరం చేశాం. నిబంధనలు పాటిస్తూ నిర్మాణాలు చేసుకుంటే అందరికీ మంచిది.తిరుపతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వంలో క్రమపద్ధతి లేకుండా టౌన్ ప్లానింగ్ చేశారని విమర్శించారు. ఓ పట్టణంలో ఇంటింటి సర్వే చేపట్టగా.. లేఔట్స్, భవనాలు ఇష్టమొచ్చినట్లు నిర్మించినట్లు- అందులో తేలిందన్నారు. అందుకే ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎల్ఆర్ఎస్, బీపీఎస్‌కు అవకాశం ఇవ్వాలని కోరామన్నారు. టీ-డీఆర్ బాండ్లు రాష్ట్రంలో ప్రధాన సమస్య. తణుకులో రూ.50 కోట్ల విలువైన బాండ్లను రూ.750 కోట్లకే జారీ చేశారు.. తిరుపతిలో 1077 బాండ్లు వచ్చాయి. వీటిలో 709 మంజూరు చేశారు.. ఇంకా 368 పెండింగ్‌లో ఉన్నాయి. వీటిలో న్యాయపరమైన సమస్యలతో 59 ఉన్నాయి. రాష్ట్రంలో విశాఖ, గుంటూరు, తిరుపతిలో ఎక్కువ టీ-డీఆర్ బాండ్లు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిని వీలైనంత తొందరగా క్లియర్ చేస్తాం' అని మంత్రి నారాయణ తెలిపారు.

# భారీ వర్షాలకు తావి నదికి వరదలు

**పాక్‌ను అప్రమత్తం చేసిన భారత్**

**న్యూఢిల్లీ,ఆగస్ట్25(జై భీమ్ న్యూస్):**

భారీ వర్షాల కారణంగా జమ్మూకశ్మీర్‌లోని తావి నది ఉప్పొంగే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అంచనా వేసింది. అదే జరిగితే పాకిస్థాన్‌లో వరదలు సంభవించే ముప్పు ఉంది. దీంతో ఇస్లామాబాద్‌లోని భారత హైకమిషన్ పాక్ అధికారులకు దీనిపై సమాచారం ఇచ్చినట్లు ఆ దేశంలోని జియో న్యూస్, దిన్యూస్ ఇంటర్నేషనల్ వంటి మీడియాల్లో కథనాలు వచ్చాయి. భారత్- పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతోన్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. వరదలపై దాయాదిని న్యూదిల్లీ అలర్ట్ చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు కొన్ని మీడియా కథనాలను ఉటంకిస్తూ ..ఇరు దేశాల మధ్య సింధూ నదీ జలాల ఒప్పందం అమలు నిలిచిపోయినప్పటికీ.. వరదలపై పాక్ ను భారత్ అప్రమత్తం చేసి మానవత్వాన్ని చాటుకుంది. అంతకుముందు ఇలాంటి సమాచారాన్ని సింధూ నది జలాల ఒప్పంద కమిషనర్ పంచుకునేవారు.ఇప్పుడు దౌత్య కార్యాలయం పాక్‌ను అప్రమత్తం చేసినట్లు- ఆ కథనాలు పేర్కొన్నాయి. భారత్ అందించిన సమాచారంతో పాక్ యంత్రాంగం తమ ప్రజలకు హెచ్చరికలు జారీ చేసినట్లు- తెలిపాయి. అయితే, దీనిపై భారత్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడి జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఘటనతో దాయాదిపై తీవ్రంగా మండిపడిన భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. 1960 నుంచి ఇరు దేశాల మధ్య అమల్లో ఉన్న సింధూ నదీ జలాల ఒప్పందాన్ని నిలిపివేసింది. ఇదిలా ఉండగా.. పాకిస్థాన్‌లో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వరదలు సంభవించాయి. జూన్ 26 నుంచి ఇప్పటివరకు 780 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా.. మరో వెయ్యి మందికి పైగా గాయపడ్డారు.

# నిబంధనలు పాటించని నిర్మాణాలు






**హైడ్రా ప్రజావాణికి 48 ఫిర్యాదులు**

**జై భీమ్ న్యూస్ హైదరాబాద్**

కోర్టు ఆదేశాలున్నా బేఖాతరు చేస్తున్నారు... చట్టాలను ఉల్లంఘిస్తున్నారు... నిబంధనలను పట్టించుకోవట్లేదంటూ పలువురు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ప్లాట్‌కు పక్కన రోడ్డున్నా.. పార్కున్నా.. కలిపేసుకుంటున్నారని వాపోతున్నారు. కోర్టు స్టేటస్ కో ఉన్నా.. గచ్చిబౌలిలో సంధ్యా కన్వెన్షన్ యజమాని శ్రీధర్ రావు పలు నిర్మాణాలు చేపడుతున్నారంటూ.. ఫెర్టిలైజర్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎంప్లాయీస్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీలోని పలువురు ప్లాట్ యజమానులు ఫిర్యాదులో పేర్కొన్నారు. లే ఔట్ నామరూపాలు లేకుండా చేసి ఇష్టానుసారం నిర్మాణాలు చేపడుతున్నారంటూ వాపోయారు. ఎక్కడా ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదని హైకోర్టు ఉత్తర్వులున్నా.. నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగిస్తున్నారంటూ ప్లాట్ యజమానులు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇదే సమయంలో తమకు అనుమతులున్నా నిర్మాణాలు చేయడానికి వీలు లేదని అభ్యంతరాలు వ్యక్తమౌతున్నాయని వాపోయారు. రహదారులు ఇష్టానుసారం నిర్మించుకుని తన వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. కాప్రా జవహార్‌నగర్ సరిహద్దులలో లే ఔట్ వేసి.. 33 అడుగుల రోడ్డును ఆక్రమించేశారని ఫిర్యాదు చేశారు. ఇలా ప్రజావాణికి 48 ఫిర్యాదులు రాగా.. పార్కులు, రహదారుల ఆక్రమణలే ఎక్కువ మొత్తంలో ఉన్నాయి. వీటిని హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ పరిశీలించి తదుపరి చర్యలకు సంబంధిత అధికారులను ఆదేశించారు. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలంలోని గోపన్నపల్లి గ్రామంలో సర్వే నంబర్ 178లో ఉన్న ప్రభుత్వ భూమి, చిన్నిపెద్ద చెరువు పరిధిలో భూ ఆక్రమణలు జరుగుతున్నాయి అని బ్రిక్స్ స్కైవుడ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు హైడ్రా ప్రజావాణి లో ఫిర్యాదు చేసారు . 2023 డిసెంబర్ 17న హమీద్ అనే వ్యక్తి ప్రభుత్వం నిర్మించిన ప్రహరీని కూల్చేసి.. చెట్లను నరికి చదును చేసి ఆక్రమించేశాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ అధికారులు స్వాధీనం చేసుకుని మొక్కలు నాటినా ఆక్రమణలు ఆగలేదని.. ప్రభుత్వ భూమిని రక్షించాలని కాలనీ వాసులు హైడ్రా ప్రజావాణిలో పేర్కొన్నారు. మేడ్చల్ జిల్లా కీసర మండలంలోని నాగారం మునిసిపాలిటీ పరిధిలో ఉన్న అన్నారాయన్ చెరువు ఆక్రమణలకు గురి అవుతోందని అన్నారాయన్ చెరువు పరి రక్షణ సమితి హైడ్రా ప్రజావాణి లో ఫిర్యాదు చేసింది. నిర్మాణ వ్యర్థాలను వేసి చెరువును మట్టితో నింపేస్తున్నారని పరిరక్షణ సమితి ప్రతినిధులు పేర్కొన్నారు. హైకోర్టు స్పష్టంగా ఆదేశాలు జారీ చేసి చెరువుల్లో ఎలాంటి డంపింగ్ కార్యకలాపాలు చేయరాదని తెలిపినా వ్యర్థాలు వేయడం కొనసాగుతోంది అని ఫిర్యాదు చేశారు. పర్యావరణానికి, జల వనరులకు ముప్పు వాటిల్లే అవకాశం ఉన్నందున హైడ్రా చర్యలు తీసుకోవాలని కోరారు. బంజారాహిల్స్ రోడ్డు నంబరు 12లోని ఎమ్మెల్యే కాలనీలో రెండు ప్లాట్ల మధ్య 100 గజాల వరకూ ప్రభుత్వ స్థలం ఉంటే.. ఇరువైపుల వారు దానిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇందులో ఒకరు కబ్జాచేసినది రెగ్యులరైజేషన్ కోసం దరఖాస్తు చేసుకోగా.. ఇంకొకరు.. ఎలాంటి దరఖాస్తు చేసుకోకుండా.. 70గజాలకు పైగా కబ్జా చేసేస్తున్నారని హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. తాను ఎల్ ఆర్ ఎస్ చెల్లించగా.. తన దరఖాస్తు ఎమ్మార్వో కార్యాయంలో పెండింగులో ఉండగా.. పక్కన ఉన్న ప్లాట్ యజమాని నేరుగా కబ్జా చేయడమే కాకుండా.. రూం కూడా నిర్మించేస్తున్నారని ఫిర్యాదుదారుడు పేర్కొన్నారు. షేక్‌పేటలోని సక్కుబాయి నగర్ లే ఔట్ మొత్తం 25 ఎకరాలు. ఇందులో మొఓత్తం 249 ప్లాట్లున్నాయి. 16,158 గజాలను ప్రజావసరాలకోసం కేటాయించారు. ఇదే లే ఔట్‌ను రివైజ్ చేశారు. 2022లో ఇష్టానుసారం పార్కులు, రహదారులు కబ్జాచేసేసి ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలను ప్లాట్లుగా మార్చేశారంటూ సక్కుబాయి నగర్ నివాసితులు ప్రజావాణిలో ఫిర్యాదుచేశారు. 2022లో రివైజ్ చేసి ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలను 13282 గజాలకు తగ్గించేశారని నివాసితులు ప్రజావాణి ఫిర్యాదులో పేర్కొన్నారు. పాత లే ఔట్ ప్రకారం 16 వేల గజాలుండేలా చూడాలని కోరారు. బేగంపేట, భగవంత్‌పురం ప్రాంతంలోని విమానాశ్రయం నుంచి వస్తున్న వరద కాలువను ఓ వ్యక్తి ఆక్రమించి మట్టితో నింపుతున్నారని.. దీంతో భగవంత్‌పురంలో నివాసాలు వర్షం వచ్చినప్పుడల్లా నీట మునుగుతున్నాయని అక్కడి నివాసితులు ప్రజావాణి ఫిర్యాదులో పేర్కొన్నారు.

# ఉస్మానియాను స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్‌లా అభివృద్ధి చేద్దాం








**తెలంగాణ, ఉస్మానియా రెండూ అవిభక్త కవలలు**

**తెలంగాణ పదానికి ప్రత్యామ్నాయం ఉస్మానియా**

**మహామహులంతా ఇక్కడి నుంచి ఉద్భవించిన వారే**

**ఓయూకు పూర్వ వైభం తీసుకొచ్చేలా ప్రతిపాదనలు**

**నిధులు ఇచ్చి అభివృద్ధి చేసేందుకు వెనకాడం**

**నరిసించే వారికి సమాధానం చెప్పేందుకు సిద్ధం**

**యూనివర్సిటీ అభివృద్ధి అధ్యయనానికి ఇంజనీర్స్ కమిటీ**

**ఓయూలో వసతి గృహాలను ప్రారంభించిన సిఎం రేవంత్**

**హైదరాబాద్,ఆగస్ట్25(జై భీమ్ న్యూస్):**

తెలంగాణ పదానికి ప్రత్యామ్నాయం ఉస్మానియా యూనివర్సిటీ అని, తెలంగాణ, ఉస్మానియా రెండూ అవిభక్త కవలల్లాంటివని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. చదువుతోపాటు పోరాటాన్ని నేర్పించే గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ అన్నారు.. రాజకీయ నాయకులు తమ ప్రయోజనాల కోసం చేతులెత్తేసినప్పుడు.. తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లింది కూడా ఉస్మానియా యూనివర్సిటీ అన్నారు. ఉస్మానియా వర్సిటీలో రూ.90 కోట్లతో నిర్మించిన భవనాలను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. దుందుభి, భీమా వసతి భవనాలను ప్రారంభించిన అనంతరం.. డిజిటల్ లైబ్రరీ, రీడింగ్ రూమ్‌లకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్, వేం నరేందర్‌రెడ్డి, కోదండరామ్, ఓయూ వీసీ కుమార్ తదితరులు పాల్గొన్నారు. సోమవారం ఉస్మానియా యూనివర్సిటీని సందర్శించిన సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. కొందరు వ్యక్తులు.. ఉస్మానియా యూనివర్సిటీని కాలగర్భంలో కలపాలని చూశారని మండిపడ్డారు. కానీ ఓయూకు పూర్వ వైభవం తీసుకురావాలని తాము నిర్ణయం తీసుకున్నామని వివరించారు. ఆ క్రమంలో 108 ఏళ్ల చరిత్ర కలిగిన వర్సిటీకి దళితుడిని వీసీ చేసి చూపించామన్నారు. దేశానికి యువ నాయకత్వం అవసరమని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమానికి పురిటి గడ్డ ఉస్మానియా వర్సిటీనేనని గుర్తు చేశారు. యూనివర్సిటీలు సమస్యలపై చర్చలకే కాదు..సైద్ధాంతిక అంశాలకు వేదిక సైతం కావాలని ఆయన ఆకాంక్షించారు. సామాజిక, సాంకేతిక అంశాలపై చర్చలు జరపాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. 1938 సాయుధ రైతాంగ పోరాటానికి ఊపిరిలూదిన గడ్డ ఇది.. దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన శివరాజ్ పాటిల్, పీవీ నర్సింహారావు ఈ యూనివర్సిటీ విద్యార్థులే.. ఉత్తమ పార్లమెంటే రియన్‌గా గుర్తింపు పొందిన జైపాల్ రెడ్డి ఈ యూనివర్సిటీ విద్యార్థినే.. తెలంగాణ నలుమూలలా ఏ సమస్య వచ్చినా మొదట చర్చ జరిగేది యూనివర్సిటీలోనే..అని అన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంతాచారిది ఉస్మానియా యూనివర్సిటీనే.. యాదయ్య, ఇషాన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి రాష్ట్ర సాధనలో సమిధలయ్యారు.. ఎంతో మంది మేధావులను అందించిన ఘనత ఉస్మానియా యూనివర్సిటీది.. గత పదేళ్ల పాలనలో ఉస్మానియా యూనివర్సిటీని నిర్వీర్యం చేసే కుట్ర జరిగింది.. ఉస్మానియా యూనివర్సిటీకి పూర్వ వైభవం తీసుకురావాలని మేం ఆలోచన చేశాం.. అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని యూనివర్సిటీలకు వీసీలను నియమించాం.. చదువుకుని చైతన్యం ఉన్న వారిని వీసీలుగా నియమించాం.. తెలంగాణ సమాజాన్ని చైతన్యపరిచే మేధా సంపత్తిని ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఆశిస్తున్నాం.. అన్నారు. దేశానికి యువ నాయకత్వం అవసరం.. దేశంలో 60 శాతం జనాభా 35 ఏళ్ల లోపు వారే.. ఇది మన దేశ సంపద.. 21 ఏళ్ల వయసులో దేశానికి సేవలంది. స్తున్నప్పుడు.. 21 ఏళ్ల యువకులు శాసన సభలో ఎందుకు అడుగుపెట్టకూడదు?.. తెలంగాణలో జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే ఆవేదన కలుగుతోంది.. యువతను గంజాయి, డ్రగ్స్ వ్యసనాలు పట్టి పీడిస్తున్నాయి.. గంజాయి, డ్రగ్స్ యువతను నిర్వీర్యం చేస్తున్నాయి.. ఆ వ్యసనాల నుంచి యువతను బయటపడేలా చేయాలి.. చదువు, చైతన్యం ఉంటేనే సమాజంలో రాణిస్తారు.. నా దగ్గర పంచడానికి భూములు లేవు, ఖజానా లేదు మీకు నేను ఇవ్వగలిగింది విద్య ఒక్కటే.. అన్నారు. మీ తలరాతలు మార్చేది చదువొక్కటే.. చదువు ఒక్కటే మిమ్మల్ని ధనవంతుల్ని చేస్తుంది, గుణవంతులను చేస్తుంది.. పేదరికం మాకు కొత్త కాదు.. ఆ పేదరికాన్ని చూసి వచ్చినవాళ్ళం.. పేదరికాన్ని పారద్రోలడం మాకంటే ఎక్కువ ఎవరికీ తెలియదు.. యూనివర్సిటీ అభివృద్ధి అధ్యయనానికి ఇంజనీర్స్ కమిటీ వేయాలని అధికారులను ఆదేశిస్తున్నా.. ఉస్మానియా యూనివర్సిటీని స్టాన్ ఫర్డ్, ఆక్స్ ఫర్డ్ స్థాయిలో తీర్చిదిద్దుతాం.. ఉస్మానియా యూనివర్సిటీ చరిత్రకు నిలువెత్తు సాక్షిగా నిలవాలి.. ఉస్మానియా యూనివర్సిటీ- లేకపోతే తెలంగాణ రాష్ట్రమే లేదు.. యూనివర్సిటీ- అభివృద్ధికి ఏం కావాలో అడగండి.. అంచనాలు తయారు చేసి ఇవ్వండి..అని అన్నారు. మళ్లీ యూనివర్సిటీకి వస్తా.. ఆర్ట్స్ కాలేజీ వద్ద మీటింగ్ పెట్టి నిధులు మంజూరు చేస్తా..పోలీసులకు నేను ఆదేశిస్తున్నా.. ఆ రోజు యూనివర్సిటీ లో ఒక్క పోలీస్ కనిపించొద్దు.. నిరసన తెలిపే వారిని నిరసన తెలపనివ్వండి.. నేను రావొద్దని అడ్డుకునే వారికి సమాధానం చెప్పే చిత్తశుద్ధి నాకుంది.. కొంతమంది రాజకీయ నాయకులకు పదవులు పోయాయన్న ఆవేదన ఉంటుంది.. వాళ్ల కొడుకులను ఏదో చేద్దామనుకుంటే ఏదో అవుతున్నారని బాధ ఉంటది.. వారి ఉచ్చులో మీరు పడొద్దు.. సమస్య ఉంటే మాకు చెప్పండి.. మా మంత్రులు మీకు అందుబాటులో ఉంటారు.. కోదండరామ్ సార్ పై కుట్ర చేసి సుప్రీం కోర్టుకు వెళ్లి పదవి తొలగించారు.. ఇదేం పైశాచిక ఆనందం.. మళ్లీ కోదండరాం సార్ కు ఎమ్మెల్సీ ఇస్తాం..అని ప్రకటించారు. అపోహలకు లోను కాకండి.. అబద్ధాల సంఘం చెప్పే మాటలు నమ్మొద్దు..వాట్సాప్, సోషల్ మీడియాలో ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారు.. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ తో సెంట్రల్ యూనివర్సిటీలో సింహాలు, ఏనుగులు ఉన్నాయని ప్రచారం చేసి అడ్డుకున్నారు.. తెలంగాణలో సింహాలు, ఏనుగులు లేనేలేవు.. మానవ రూపంలో ఉన్న మృగాలు ఉన్నాయి.. వాళ్లు తెలంగాణ సమాజానికి పట్టిన చెదలు లాంటివారు.. వాళ్లు తెలంగాణ సమాజం బాగు కోరుకోరు.. వాళ్లు మళ్లీ వస్తే ఉస్మానియా యూనివర్సిటీని ఉండనివ్వరు.. మీ చదువుకు ఏం కావాలో అడగండి.. ఉస్మానియా యూనివర్సిటీని అభివృద్ధి చేసే బాధ్యత నాది అని సీఎం రేవంత్ తెలిపారు.



# జైలు నుంచే పాలన చేస్తామంటే ఎలా

**ఎవ్వరైనా జైలుకెళితే పదవి ఊడాల్సిందే**
**కేంద్రహోంమంత్రి అమిత్ షా**

**న్యూఢిల్లీ,ఆగస్ట్25(జై భీమ్ న్యూస్):**

ముఖ్యమంత్రి అయినా.. ప్రధానమంత్రి అయినా జైలు నుంచే పరిపాలన చేయడం ఎలా కుదురుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రశ్నించారు. మన ప్రజాస్వామ్యానికి అది మర్యాదపూర్వకంగా ఉంటుందా? అంటూ విపక్షాలపై మండిపడ్డారు. ఓ ప్రముఖ జాతీయ మీడియా సంస్థ అమిత్ షా ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈసందర్భంగా 130వ రాజ్యాంగ సవరణ బిల్లు సహా పలు అంశాలపై ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా 2013 నాటి ఉదంతాన్ని ప్రస్తావిస్తూ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీపై ధ్వజమెత్తారు. రాజ్యాంగ సవరణ బిల్లులో నైతికత లేదని విపక్షాలు అంటున్నాయి. నాడు లాలూ యాదవ్‌ను కాపాడేందుకు అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్ పత్రాలను రాహుల్ గాంధీ చింపేశారు. ఆ రోజే ఆయన నైతికతతో వ్యవహరిస్తే ఇప్పుడు ఈ పరిస్థితి వచ్చేది కాదు. ఈ రాజ్యాంగ సవరణపై కాంగ్రెస్ ద్వంద్వ వైఖరి



ప్రదర్శిస్తోంది. వరుస వైఫల్యాలతో ఆ పార్టీ ఆలోచనావిధానం మందగించి ఉంటుందని కేంద్రమంత్రి ఎద్దేవా చేశారు. విపక్షాలు ఇప్పటికీ కూడా జైలుకు వెళ్తే సులభంగా ప్రభుత్వాలు ఏర్పాటు చేయగలమని అనుకుంటున్నారు. వారు జైలునే సీఎం, పీఎం అధికారిక నివాసాలుగా మార్చేస్తారు. అప్పుడు డీజీపీ, చీఫ్ సెక్రటరీ, కేబినెట్ సెక్రటరీ వంటి ఉన్నతాధికారులు జైలు నుంచే ఆదేశాలు తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. ఇలాంటి సిద్ధాంతాలను నేను, మా పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. జైలు నుంచే ప్రభుత్వాలను నడిపే పరిస్థితి మన దేశంలో రాకూడదని అమిత్ షా అన్నారు.ప్రధాని గానీ, ముఖ్యమంత్రి గానీ లేదా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఉన్న ఏ నేత అయినా సరే.. ఏదైనా కేసులో అరెస్టయితే 30 రోజుల్లో బెయిల్ పొందాలి. లేదంటే తమతమ పదవులకు రాజీనామా చేయాలి. అలా చేయకపోతే.. చట్టమే వారిని తప్పించేలా 130వ రాజ్యాంగ సవరణను తీసుకొస్తున్నాం. చట్టమేదైనా ప్రభుత్వం, ప్రతిపక్షానికి ఒకేలా అమలవుతుంది. ఈ నిబంధన ప్రధాని పదవికి కూడా వర్తించేలా స్వయంగా నరేంద్రమోదీనే దీన్ని సవరణలో చేర్చారు. రాజ్యాంగ సవరణను తీసుకొస్తే దానిపై అభ్యంతరాలు లేవనెత్తే హక్కు అందరికీ ఉంటుంది. అంతేగానీ, పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేందుకు కూడా అవకాశం లేకుండా ఆందోళనలు చేస్తే ఎలా అని ప్రతిపక్షాలపై హోంమంత్రి మండిపడ్డారు. ఈ బిల్లు కచ్చితంగా పార్లమెంట్‌లో ఆమోదం పొందుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. 130వ రాజ్యాంగ సవరణ బిల్లుపై విపక్షాల ఆరోపణలను అమిత్ షా తీవ్రంగా ఖండించారు.

## లేడీడాన్ అరుణ ఫోన్‌లో గుట్టు

**రట్టు చేసేందుకు పోలీసుల యత్నం**

**నెల్లూరు,ఆగస్ట్25(జై భీమ్ న్యూస్):**

జిల్లాకు చెందిన లేడీ డాన్ అరుణ నుంచి స్వాధీనం చేసుకన్న ఫోన్ల ద్వారా మరింత గట్టు రట్టు అయ్యే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు. ఎవరి గుట్టు ఎప్పుడు బయట పడుతుందనేది టెన్షన్‌లో వారంతా ఉన్నట్లు చర్చ అయితే సాగుతోంది. మరోవైపు అరుణ అరెస్ట్ కావడంతో.. ఆమె చేసిన అరాచకాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఇప్పటికే అమె వల్ల బాధితులుగా మారిన వారు.. పోలీసులను ఆశ్రయిస్తున్నారు. ఆ క్రమంలో అరుణపై నెల్లూరు జిల్లాలోని కోవూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయింది. అరుణ అరాచకాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తుండడంతో.. కారు డిక్కీలో దాక్కుని పారిపోతున్న ఆమెను అద్దంకి వద్ద పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. అనంతరం ఆమెను కోర్టులో హాజరుపరచగా.. న్యాయమూర్తి 14 రోజుల పాటు- రిమాండ్ విధించారు. ఆమె ఫోన్లలో కొంత మంది ప్రభుత్వాధికారులు, ప్రజా ప్రతినిధుల ఆడియో వీడియో రికార్డులతోపాటు- వందల కొద్ది ఫొటోలు ఉండి ఉంటాయని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వైసీపీ ప్రభుత్వ హయాంలో నెల్లూరు జిల్లాలో విధులు నిర్వహించిన ఐపీఎస్ అధికారితో ఉన్న ఫొటోలు, వీడియోలు ఆ ఫోన్‌లోనే ఉన్నట్లు- వారు సందేహం వ్యక్తం చేస్తున్నారు. కస్టడీకి తీసుకున్నప్పుడు ఆమెతోనే ఈ ఫోన్లను తెరిపించి.. వాటిలోని సమాచారాన్ని వెలికి తీయాలని పోలీసులు భావిస్తున్నారు. అందుకు కోర్టు అనుమతి తీసుకుని.. వాటిని ఆమె సమక్షంలోనే తెరిపించాలని పోలీసులు నిర్ణయించారు. ఈ నేపథ్యంలో ఆమెతో సన్నిహిత సంబంధాలు కొనసాగించిన వారిలో అలజడి ప్రారంభమైనట్లు- తెలుస్తోంది. అదీకాక.. అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉన్నత స్థాయి వ్యక్తులతో ఫోన్లలో మాట్లాడినప్పుడు.. వారి వాయిస్ రికార్డు చేయడంతోపాటు- వారితో సన్నిహితంగా ఉన్నప్పుడు ఫొటోలు, వీడియోలు తీసుకోవడం ఆమెకు అలవాటని అరుణ సన్నిహితులు చెబుతున్నారు. అయితే గతంలో ఇలా తీసిన వీడియో, ఆడియోల ద్వారా పలువురిపై ఉన్నతాధికారులకు ఆమె ఫిర్యాదు చేసినట్లు- ఒక చర్చ సైతం ప్రస్తుతం నెల్లూరు జిల్లాలో కొనసాగుతోంది. అంతేకాకుండా.. అరుణకు వెన్నుదన్నుగా నిలిచిందెవరు? ఆమె ఎవరెవర్ని బెదిరించింది? తదితర అంశాల గుట్టు- తేల్చేందుకు పోలీసులు ఇప్పటికే రంగంలోకి దిగారు. ఆ క్రమంలో గత రెండేళ్లకు సంబంధించిన ఆమె కాల్ డీ-టె-యిల్‌ను తెప్పించి విశ్లేషించారు. అందులో పలు సంచలన విషయాలు వెలుగులోకి వచ్చినట్లు- తెలిస్తోంది. ఆ క్రమంలో ఉమ్మడి నెల్లూరు జిల్లాకు చెందిన ఒక ప్రముఖుడితో ఆమె తరచూగా సంభాషణలు జరిపినట్లు- పోలీసులు గుర్తించారు. అతడు కారణంగానే శ్రీకాంత్ జైలు నుంచి పేరోల్‌పై విడుదలైనట్లు- పోలీసులు కనుగొన్నారు.

## గేట్ పరీక్షకు 28నుంచి దరఖాస్తులు

**హైదరాబాద్,ఆగస్ట్25(జై భీమ్ న్యూస్) :**

దేశంలోని ఐఐటీ-లు సహా పలు ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థల్లో ఎం.టెక్, పిహెచ్‌డి కోర్సుల్లో వచ్చే ఏడాది ప్రవేశాలకు నిర్వహించే గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజినీరింగ్ (గేట్ 2026) పరీక్షకు సంబంధించినఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ల తేదీల్లో మార్పు చోటుచేసుకుంది. నోటిఫికేషన్‌లో పేర్కొన్న ప్రకారం సోమవారం ఆగస్టు 25నుంచి దరఖాస్తుల పక్రియ ప్రారంభం కావాల్సి ఉండగా.. తాజా నిర్ణయం ప్రకారం ఈనెల 28 నుంచి సెప్టెంబర్ 28 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు- ఐఐటీ- గువాహటి ఓ ప్రకటనలో వెల్లడించింది. ఈ మేరకు బుక్‌లెట్‌లోనూ మార్పులు చేసింది. ఆలస్య రుసుంతో అక్టోబర్ 9 వరకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపింది.

## రేఖాగుప్తాకు జడ్ ప్లస్ ఉపసంహరణ

**న్యూఢిల్లీ,ఆగస్ట్25(జై భీమ్ న్యూస్):**

ఢిల్లీ ముఖ్యమంత్రికి కల్పించిన జెడ్ కేటగిరీ సీఆర్‌పీఎఫ్ సెక్యూరిటీని కేంద్రం ఉపసంహరించుకున్నట్టు అధికారిక వర్గాలు తెలిపాయి. ఇకపై ఢిల్లీ పోలీసులు ముఖ్యమంత్రికి భద్రత కల్పించనున్నారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన అధికారిక కార్యక్రమంలో ఓ వ్యక్తి సీఎం రేఖా గుప్తాపై దాడి చేసిన నేపథ్యంలో కేంద్రం సీఎంకు జెడ్ క్యాటగిరీ భద్రత కల్పించింది. ముఖ్యమంత్రికీ భద్రత కల్పించాలని కేంద్ర హోమ్ శాఖ సీఆర్‌పీఎఫ్‌ను ఆదేశించింది. ఈ భద్రతను మరింత కాలం పొడిగించొచ్చన్న వార్తలు వెలువడ్డాయి. అయితే, కేంద్రం ఢిల్లీ సీఎం జెడ్ కేటగిరీ భద్రతా ఏర్పాట్లను తొలగించేందుకు నిర్ణయించింది. ఇకపై సీఎం భద్రత వ్యవహారాలను ఢిల్లీ పోలీసులు పర్యవేక్షించనున్నారు. సీఎం రేఖ గుప్తా సివిల్ లైన్స్‌లోని 'జన్ సున్‌వాయి' కార్యక్రమం నిర్వహిస్తున్న సమయంలో ఈ దాడి జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనకు సంబంధించి ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు సక్రియా రాజేశ్‌భాయ్ ఖిమ్జీ ఆటోడ్రైవర్ అని, అతడు గుజరాత్‌లోని రాజ్‌కోట్‌కు చెందిన వాడని పోలీసులు తెలిపారు. ఘటనపై దర్యాప్తులో భాగంగా పోలీసులు.. సీఎం నివాసంలో భద్రతా లోపాలను కూడా గుర్తించారు. ఈ లోపాల కారణంగా పెను ప్రమాదం సంభవించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోనున్నారు. ఇందుకు సంబంధించిన నివేదికను హోం మంత్రిత్వ శాఖకు పంపించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి.

## కొనసాగుతున్న యూరియ పడిగాపులు

**నల్గొండ,ఆగస్ట్25(జై భీమ్ న్యూస్):**

ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా యూరియా కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారు. గత పక్షం రోజులుగా ఇదే పరిస్తితి ఉంది. దీంతో రైతులు మండిపడుతున్నారు. పంపిణీ కేంద్రాల వద్ద తెల్లవారుజాము నుంచే బారులు తీరారు. త్రిపురాంతకం, శాలిగౌరారం పీఏసీఎస్‌ల వద్ద క్యూలైన్లలో ఆధార్ కార్డులు, చెప్పులుపెట్టి నిరీక్షిస్తున్నారు. మరోవైపు సూర్యాపేట జిల్లా అనంతగిరిలో ఉదయం 5 గంటల నుంచే రైతులు క్యూ కట్టారు. పలు కేంద్రాల వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొనడంతో పోలీసులు పహారా కాస్తున్నారు. ఆయా జిల్లాల కలెక్టర్లు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ప్రతి రైతుకూ యూరియా బస్తాలు అందేలా చర్యలు చేపడుతున్నారు.

## ఉల్లి లారీ బోల్తా: ట్రాఫిక్ జామ్

సంగారెడ్డి,ఆగస్ట్25(జై భీమ్ న్యూస్): సంగారెడ్డి జిల్లా ఇస్నాపూర్ శివారులో ఉల్లిగడ్డ లోడుతో వెళ్తున్న లారీ బోల్తాపడింది. దీంతో ముంబై జాతీయ రహదారిపై ఆరు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి . ఆదివారం రాత్రి ఉల్లిలోడుతో వెళ్తున్న లారీ ఇస్నాపూర్ వద్ద అదుపుతప్పి నేషనల్ హైవేపై డివైడర్‌ను ఎక్కించడంతో బోల్తాపడింది. దీంతో లారీలోని ఉల్లి బస్తాలు రహదారిపై పడిపోయాయి. సోమవారం మధ్యాహ్నం అవుతున్నప్పటికీ లారీని అక్కడి నుంచి తీయలేదు. మరోవైపు రోడ్డు విస్తరణ పనులు జరుగుతుండటంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వాహనాలు నిదానంగా కదులుతుండటంతో ఓ అంబులెన్స్ ట్రాఫిక్‌లో చిక్కుకుపోయింది. వాహనదారులు, యువత కలిసి డివైడర్‌పై నుంచి అంబులెన్స్‌ను రోడ్డు దాటించడంతో అది వెళ్లిపోయింది.

## జూబ్లీహిల్స్‌లో మరో ఆక్రమణ తొలగింపు

**ప్రభుత్వ భూమికి కబ్జా చెర నుంచి విముక్తి**
**2వేల గజాల భూమి విలువ వందకోట్లు: హైడ్రా**

**హైదరాబాద్,ఆగస్ట్25(జై భీమ్ న్యూస్):**

హైడ్రా మరో ఆక్రమణను తొలగించింది. జూబ్లీహిల్స్ చెక్‌పోస్టుకు చేరువలోని ప్రధాన రహదారికి ఆనుకుని, ఆక్రమణలకు గురైన 2,000 చ.గ.ల భూమిని కాపాడినట్టు- హైడ్రా అధికారులు వెల్లడించారు. మార్కెట్‌లో ఈ భూమి విలువ సుమారు రూ.100 కోట్లుగా ఉంటుందని హైడ్రా పేర్కొన్నది. గత రెండు దశాబ్దాలుగా అక్రమార్కుల చేతిలో కబ్జా అయిన భూమికి హైడ్రా సోమవారం విముక్తి కల్పించింది. జూబ్లీహిల్స్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీకి సంబంధించిన ఈ భూమి లేఅవుట్ ప్రకారం ప్రజావసరాలకు ఉద్దేశించిందని హైడ్రా తెలిపింది. పిల్లా సత్యనారాయణ వ్యక్తి ఆ భూమిని ఆక్రమించి, ఫేక్ ఇంటి నెంబర్ క్రియేట్‌చేసి అందులో నర్సరీ నడుతున్నాడనీ, ఆయనపై జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్‌లో కేసు కూడా నమోదైనట్టు- హైడ్రా అధికారులు వివరించారు. ఆ భూమిని జీహెచ్‌ఎంసి పలుమార్లు స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేసింది. ఆక్రమణకు పాల్పడిన సత్యనారాయణ హైకోర్టును ఆశ్రయించాడు. కోర్టును కూడా తెచ్చుకున్నాడు. స్టేటస్‌కో ఉంటుండగా అక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదు. నర్సరీ నడపరాదు. కానీ, అక్కడ అనుమతిలేని పెద్దుల నిర్మాణాలు, నర్సరీ వ్యాపారాన్ని నిర్వహించారు.జూబ్లీహిల్స్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ- ఈ అవకతవకలపై హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేసింది. హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ ఆదేశాలతో హైడ్రా అధికారులు పూర్తిస్థాయి విచారణ చేపట్టారు. లేఅవుట్ ప్రకారం ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలంగా నిర్ధారించారు. నర్సరీ నడుపుతున్న సత్యనారాయణకు హైడ్రా నోటీసులు ఇచ్చింది. ఈ నోటీసులపై తిరిగి హైకోర్టును ఆశ్రయించిన సత్యనారాయణకు అక్కడ చుక్కెదురైంది. గతంలో ఉన్న స్టేటస్‌కోను కూడా కొట్టేసి.. హైడ్రా తీసుకోబోయే చర్యలకు హైకోర్టు అనుమతినిచ్చిందని హైడ్రా అధికారులు తెలిపారు. కోర్టు ఆదేశాలతో సోమవారం ఉదయం జూబ్లీహిల్స్‌లో కూల్చివేతలను హైడ్రా చేపట్టింది. నర్సరీలో మొక్కలను తరలించుకునేందుకు అవకాశం ఇచ్చి అక్కడ పెద్దలతో పాటు- ఆక్రమణలను తొలగించింది. 2.000 చ.గ.ల స్థలంలో హైడ్రా కాపాడినట్టు- పేర్కొంటూ బోర్డులను హైడ్రా ఏర్పాటు- చేసింది. జూబ్లీహిల్స్ కోఆపరేటవి హౌసింగ్ సొసైటీ- అధ్యక్షుడు రవీంద్రనాథ్‌తో పాటు- పాలక మండలి సభ్యులు సంతోషం వ్యక్తంచేశారు. సుదీర్ఘంగా తాము చేస్తున్న న్యాయ పోరాటం ఫలించిందని వారు పేర్కొన్నారు. రూ. 100 కోట్ల విలువచేసే భూమిని కబ్జాదారుల నుండి విడిపించినందుకు తెలంగాణ ప్రభుత్వానికి హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో పాటు- జీహెచ్‌ఎంసి అధికారులకు సొసైటీ- ప్రతినిధులు, పాలకమండలి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ర్యాపిడో డ్రైవర్లుగా మహిళలు

**అభినందనలు తెలిపిన మంత్రి తోకేశ్**

**అమరావతి,ఆగస్ట్25(ఆర్ఎన్):**

స్త్రీ శక్తి' ద్వారా ఉచిత బస్సు ప్రయాణ పథకం గొప్ప విజయమని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. మరోవైపు ర్యాపిడో భాగస్వామ్యంలో వెయ్యి మందికి పైగా మహిళా డ్రైవర్లకు ఉపాధి కలగడం సంతోషమని చెప్పారు. మహిళలు ఈవీ వాహనాలు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం రాయితీ ఇస్తోందన్నారు. రవాణా ప్రణాళిక (మొబిలిటీ-) అంటే కేవలం ప్రయాణం కాదు.. ఇది అవకాశం, గౌరవం అని పేర్కొన్నారు. ముమ్మాటికీ ఇది మంచి ప్రభుత్వమే అని వివరించారు. మహిళల ర్యాపిడో వాహనాల డ్రైవింగ్‌పై ఓ వీడియోను లోకేశ్ 'ఎక్స్'లో పోస్టు చేశారు.

## ఢిల్లీ చేరుకున్న సిఎం రేవంత్, మంత్రులు

**బిసి బిల్లుపై న్యాయ కోవిదులతో చర్చ**
**రాహుల్ ర్యాలీలో పాల్గొనేందుకు నేడు బీహార్‌కు**

**న్యూఢిల్లీ,ఆగస్ట్25(జై భీమ్ న్యూస్):**

ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి,డిప్యూటి సిఎం మల్లు భట్టి క్రమార్క, పలువురు మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి, పొంగులేటి తదితరులు ఢిల్లీ చేరుకున్నారు. బిసి బిల్లుపై న్యాయ కోవిదులతో చర్చించనున్నారు. అలాగే సీనియర్ లాయర్, ఎంపి అభిషేక్ సింఘ్వీ, జస్టిస్ సుదర్శన్ రెడ్డిలతో చర్చిస్తారు. అలాగే మంగళవారం బీహార్‌లో రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న ర్యాలీలో సిఎం తదితర మంత్రులు పాల్గొంటారు. ఇకపోతే వెనుకబడిన వర్గాల వారికి 42 శాతం రిజర్వేషన్ల కోసం తెలంగాణ ప్రభుత్వం ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టులో వేసిన కేసులో ఇంప్లీడ్ కానుందని సమాచారం. రాష్ట్రపతి గవర్నర్ కు పంపిన బిల్లుల ఆమోదంపై రాజ్యాంగ బద్ధతను సవాలు చేస్తూ తమిళనాడు, కేరళ ప్రభుత్వాలు దాఖలు చేసిన పిటిషన్లపై సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ సారథ్యంలోని ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం విచారణ జరుపుతోంది. ఆరు నెలల క్రితం బీసీలకు 42??? రిజర్వేషన్లు కేటాయిస్తూ తెలంగాణ అసెంబ్లీ తీర్మానం చేసింది. దానిని గవర్నర్ కు పంపగా.. ఆయన కేంద్ర హోంశాఖ ద్వారా రాష్ట్రపతికి పంపారు. తమిళనాడు, కేరళ కేసుల్లో తెలంగాణ కూడా ఇంప్లీడ్ కావాలని బా విస్తోంది. ఈ మేరకు సుప్రీంకోర్టుద్వారా కేంద్రపై ఒత్తిడి తెచ్చేందుకు ప్రయత్నాలు ప్రారంభించనుంది. ఇందుకోసం సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి చేరుకున్నారు. న్యాయ నిపుణులతో చర్చించనున్నట్టు- తెలుస్తోంది. బీసీ రిజర్వేషన్ల కోసం ఎంపిక చేసిన మంత్రి వర్గ ఉపసంఘం సభ్యులు మల్లు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు ఢిల్లీ వెళ్లారు. ఉదయం సీఎం రేవంత్ రెడ్డి ఈ మంత్రులకు పర్సనల్ గా కాల్ చేసి ఢిల్లీకి రావాలని కోరారు. దీంతో వరంగల్ పర్యటనలో ఉన్న సీతక్క, కరీంనగర్ పాదయాత్రలో ఉన్న పొన్నం ప్రభాకర్ సహా మిగిలిన మంత్రులు హుటాహుటిన ఢిల్లీ బయల్దే రివెళ్లారు. అక్కడ న్యాయ కోవిదులతో చర్చించి సుప్రీంకోర్టు లో పెండింగ్ లో ఉన్న కేరళ, తమిళనాడు కేసులో ఇంప్లీడ్ కానున్నారు. సెప్టెంబర్ 30 లోగా ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు గడువు విధించింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా ఏర్పాట్లు- పూర్తి చేసింది. 2023 డిసెంబర్ లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాహుల్ గాంధీ సూచన మేరకు కులగణన నిర్వహించి బీసీల లెక్క తేల్చింది. ఈ మేరకు 42??? రిజర్వేషన్లు కేటాయిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసింది. దీనిని ఎలాగైనా అమల చేయాలని చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్న ప్రభుత్వం కేంద్రానికి లేఖలు రాయడంతోపాటు- ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా సైతం నిర్వహించింది. పార్లమెంటు-లో నిరసన వ్యక్తం చేసింది. రాష్ట్రపతిని కలిసి నేరుగా విజ్ఞప్తి చేసేందుకు ప్రయత్నించగా అపాయింట్ మెంట్ దొరకలేదు. వీలైనంత త్వరగా బీసీ రిజర్వేషన్లను కొలిక్కి తేవాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నారు.

## రఘురామపై కానిస్టేబుల్ కేసు

**ఉపసంహరణకు అంగీకరాంతో కొట్టివేత**

**న్యూఢిల్లీ,ఆగస్ట్25(జై భీమ్ న్యూస్):**

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజుపై కానిస్టేబుల్ కేసుకు సంబంధించి సుప్రీం కోర్టులో ఊరట లభించింది. ఫరూక్ బాషా అనే కానిస్టేబుల్ దాఖలు చేసిన ఎఫ్ఐఆర్‌ను సోమవారం సుప్రీం ధర్మాసనం కొట్టివేస్తున్నట్లు తీర్పువెలువరించింది. రఘురామ, అతడి కార్యాలయ సిబ్బంది దాడి చేశారంటూ కొన్నేళ్ల కిందట కేసు వేసిన పిటిషనర్ ఫరూక్.. ఈ కేసును తాను కొనసాగించు కోదలచుకోవడం లేదంటూ అత్యున్నత న్యాయస్థానంలో అఫిడవిట్ దాఖలు చేశారు. ఈ అఫిడవిట్ పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ జెకె మహేశ్వరి ధర్మాసనం ఈ కేసును కొట్టివేస్తున్నట్లు- తీర్పు ఇచ్చింది.కొన్నేళ్ల క్రితం హైదరాబాద్ గచ్చిబౌలి బౌల్డర్ హిల్స్‌లోని రఘురామకృష్ణరాజు నివాసం వద్ద ఎస్‌కే ఫరూక్ బాషా అనుమానాస్పదంగా తిరుగుతుండగా.. ఆయన భద్రతా సిబ్బంది పిలిచి విచారించారు. ఐడీ, ఆధార్ కార్డులు చూపించమని అడగ్గా ఫరూక్ అందుకు నిరాకరించాడు. దీంతో అనుమానం వచ్చి గచ్చిబౌలి పోలీసులకు అప్పగించి రఘురామ పీఏ ఫిర్యాదు చేశారు. పోలీసుల దర్యాప్తులో ఫరూక్ బాషా ఏపీ ఇం-టె-లిజెన్స్ కానిస్టేబుల్ అని తేలింది. ఆ తర్వాత విధి నిర్వహణలో ఉన్న తనపై నలుగురు వ్యక్తులు దాడి చేశారంటూ.. ఎంపీ రఘురామ కృష్ణరాజుతోపాటు- మరో నలుగురిపై ఫరూక్ బాషా కూడా పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం తనతో పాటు- తన కుమారుడు, మరో ఇద్దరిపై నమోదైన కేసును క్వాష్ చేయాలని రఘురామ హైకోర్టును ఆశ్రయించగా చుక్కెదురైంది. ఈ తీర్పును సవాల్ చేస్తూ 12 జూలై 2022న సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ సమయంలో ఎంపీగా ఉన్నానని, అప్పటి సీఎం వైఎస్ జగన్‌తో ఘర్షణలు ఉన్న కారణంగా వై కేటగిరీ భద్రత ఉండేదన.. అందుకే అనుమానాస్పదంగా తిరుగాడుతున్న వ్యక్తిని సందేహంతో ప్రశ్నిస్తే ఇదంతా జరిగిందని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. అదీగాక, ఇటీవల ఫరూక్ సైతం ఏపీకి, హైదరాబాద్ కు 400 కిలోమీటర్ల దూరం ఉన్న కారణంగా పిటిషన్ ఉపసంహరించుకోవాలని ముందుకొచ్చిన నేపథ్యంలో సుప్రీం ధర్మాసనం కేసును కొట్టివేసింది.

## దర్యాప్తునకు సహకరించండి

**న్యూఢిల్లీ,ఆగస్ట్25(జై భీమ్ న్యూస్):**

ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ఐపీఎస్ అధికారి ప్రభాకర్ రావు బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో మరోసారి విచారణ జరిగింది. వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. దర్యాప్తునకు సహకరించాలని ప్రభాకర్‌రావును ఆదేశించింది. ప్రభాకర్ రావు దర్యాప్తునకు ఏమాత్రం సహకరించడం లేదని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. కేసు దర్యాప్తునకు సంబంధించిన స్టేటస్ రిపోర్ట్ దాఖలు చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా, సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు. ఎలక్ట్రానిక్ పరికరాలు, సాక్ష్యాధారాలు టాంపరింగ్ చేశారని సిద్ధార్థ లూథ్రా అన్నారు. డేటా రికవరీ చేయడానికి కూడా సహకరించడం లేదని చెప్పారు. తాను స్వయంగా వచ్చి కేసు వివరాలు అన్నీ చెప్తానని ఆయన కోర్టుకు విజ్ఞప్తి చేశారు. అప్పటివరకు పాస్ ఓవర్ ఇవ్వాలని కోరారు. ప్రభాకర్ రావు ఇచ్చిన ఎలక్ట్రానిక్ పరికరాలు అన్నీ ఫార్మాట్ చేసి ఇచ్చారని సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన ల్యాప్‌ట్యాప్ కూడా అదే స్థితిలో ఉందని, దానిలో కూడా ఎలాంటి డేటా లేకుండా చేశారని తుషార్ మెహతా అన్నారు. ప్రభాకర్‌రావు దర్యాప్తునకు సహకరించడం లేదని తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. అయితే ఎన్నిసార్లు పిలిచినా దర్యాప్తునకు హాజరవుతున్నట్లు- ప్రభాకర్‌రావు తరఫు న్యాయవాది శేషాద్రి నాయుడు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన ల్యాప్‌టాప్ కూడా అదే స్థితిలో ఉందని, దానిలో ఎలాంటి సమాచారం లేదని తెలిపారు.

# చవితి రోజు ఓజి నుంచి సువ్విసువ్వి పాట విడుదల

కథానాయకుడు పవన్ కల్యాణ్ 'ఓజీ'తో థియేటర్లలో సందడి చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఆయన.. ప్రియాంక అరుల్ మోహన్ జంటగా నటించిన ఈ చిత్రాన్ని సుజీత్ తెరకెక్కించారు. డీవీవీ ఎంటర్-టైన్‌మెంట్ సంస్థ నిర్మించింది. ఇమ్రాన్ హష్మీ ప్రతినాయకుడిగా నటించారు. ఈ సినిమా సెప్టెంబరు 25న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే ఈ నెల 27న వినాయక చవితి సందర్భంగా దీంట్లోని 'సువ్వి సువ్వి' అనే గీతాన్ని విడుదల చేయనున్నారు. అందులో పవన్, ప్రియాంక జంటగా నీటిలో దీపాల్ని వదులుతూ కనిపించారు. ఇది ముంబయి నేపథ్యంగా సాగే గ్యాంగ్‌స్టర్ డ్రామా కథతో రూపొందింది. పవన్ ఇందులో ఓజాస్ గంభీర అనే శక్తిమంతమైన పాత్రలో కనువిందు చేయనున్నారు. ఈ చిత్రానికి తమన్ సంగీతమందిస్తున్నారు. అభిమానులు త్వరలో రాబోయే క్షఏ సినిమా కోసం భారీ అంచనాలతో ఎదురుచూస్తున్నారు. సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న క్షఏ కు సంబంధించిన ప్రమోషనల్ మెటీ-రియల్, పోస్టర్లు, గ్లింప్స్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇటీ-వల విడుదలైన మొదటి పాట సెన్సేషన్ క్రియేట్ చేయగా. ఈ పాటకు సంబంధించిన పోస్టర్‌లో పవన్ కళ్యాణ్, హీరోయిన్ ప్రియాంక రొమాంటిక్ స్టిల్‌లో కనిపించారు. దీపాల కాంతుల్లో ఇద్దరూ ప్రకాశిస్తున్నారు. ఇక ఆ పోస్టర్‌లో పవన్ కల్యాణ్ కుడి చేతిపై జపాన్ భాషలో మూడు పదాలు టాటూ రూపంలో ఉన్నాయి. వాటి అర్థం ఎంటా అని అభిమానులు తల కొట్టుకుంటున్నారు. అయితే సమాచారం ప్రకారం.. మొదటి అక్షరం: ప్రామిస్, రెండో అక్షరం: బలం , మూడో అక్షరం: ఫైర్ దీని అర్థం అంట. ఈ వార్త వైరల్ అవుతుంది. ఈ పవర్‌ఫుల్ వర్డ్స్.. ఈ మూవీలో పవన్ కళ్యాణ్ క్యారెక్టర్‌కు ప్రత్యేకత, సెన్సేషన్‌ను ఇస్తున్నాయి.






# వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గోల్డ్ ఎడిషన్‌లో బాలయ్యకుచోటు

**ప్రశంసలు కురిపించిన సినీ, రాజకీయ ప్రముఖులు**
**మరెన్నో మైలురాళ్లు చేరుకోవాలని పవన్ ఆకాంక్ష**

భారతీయ సినిమా రంగంలో 50ఏళ్ల అసాధారణ ప్రయాణాన్ని పురస్కరించుకుని అగ్ర కథానాయకుడు బాలకృష్ణకు అరుదైన గౌరవం దక్కింది. లండన్‌కి చెందిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గోల్డ్ ఎడిషన్‌లో ఆయనకి చోటు-దక్కింది. భారతీయ చిత్ర పరిశ్రమలో ఈ గౌరవాన్ని పొందిన తొలి నటుడు ఆయనే. ఈ ఘనతని పురస్కరించుకుని ఈ నెల 30న హైదరాబాద్‌లో బాలకృష్ణను సత్కరించనుంది వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్. ఈ సందర్భంగా ఆ సంస్థ సీఈవో సంతోశ్ శుక్లా స్పందిస్తూ... నటుడిగా బాలకృష్ణ ఘనమైన వారసత్వాన్ని, హిందూపురం శాసనసభ్యుడిగా, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ఛైర్మన్‌గా ప్రజలకు అందించిన సేవల్ని ప్రశంసించారు. బాలకృష్ణ గొప్పతనం వెండితెరని మించి విస్తరించిందని, ఆయన అంకితభావం, సామాజిక సేవ స్ఫూర్తిదాయకం అన్నారు. అరుదైన ఈ గౌరవాన్ని పురస్కరించుకుని బాలకృష్ణకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్‌తో పాటు- పలువురు ప్రముఖులు సామాజిక మాధ్యమాల వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. బాలకృష్ణ సినీ రంగానికి చేసిన సేవలకుగానూ భారత ప్రభుత్వం కొన్ని నెలల కిందే పద్మభూషణ్ పురస్కారాన్ని ప్రదానం చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం బాలకృష్ణ 'అఖండ 2' చిత్రంలో నటిస్తున్నారు. ఈ క్రమంలోనే ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, సినీ నటు-డు పవన్ కల్యాణ్ సైతం సోషల్ మీడియా ద్వారా బాలకృష్ణకు శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన సినిమాకు చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా.. ఆయన తన పోస్టులో బాలనటుడిగా తెలుగు చలన చిత్ర రంగంలోకి స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి నట వారసుడిగా అడుగుపెట్టి జానపదాలు, కుటుంబ కథా చిత్రాలు, యాక్షన్ చిత్రాలతో ప్రేక్షకులను మెప్పిస్తూ, నట జీవితంలో 50 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణం పూర్తి చేసుకున్న తరుణంలో వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు- సాధించిన ప్రముఖ నటులు, హిందూపురం ఎమ్మెల్యే పద్మ భూషణ్ నందమూరి బాలకృష్ణ గారికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నాను. ఆయన మరిన్ని సంవత్సరాలు తన నటనతో ప్రేక్షకులను అలరిస్తూ, ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షిస్తున్నా అన్నారు.

# పరదాలో తప్పులు వెదకడం సరికాదు



**నటి అనుపమ పరమేశ్వరన్**

అనుపమ పరమేశ్వరన్ నటించిన నాయికా ప్రాధాన్య చిత్రం 'పరదా' దర్శకుడు ప్రవీణ్ కంద్రేగుల తెరకెక్కించిన ఈ సినిమా ఈనెల 22న విడుదలైన సంగతి తెలిసిందే. సోమవారం నిర్వహించిన థాంక్స్‌మీట్‌లో అనుపమ, ప్రవీణ్, నటుడు రాగ్ మయూర్ తదితరులు పాల్గొన్నారు. అనుపమ మాట్లాడుతూ.. నేను నటించిన వాటిలో 'పరదా' నాకు చాలా ఇష్టం. కొందరు ప్రేక్షకులు వినోదాత్మక చిత్రాలు చూడాలనుకుంటారు. మరికొందరు కథాబలం ఉన్న ఇలాంటి సినిమాలు చూసేందుకు ఆసక్తి చూపిస్తుంటారు. ఎవరి అభిప్రాయం వారిది. 'పరదా'ని ఓ ప్రయోగాత్మక చిత్రంగా పేర్కొంటూనే కొందరు అందులో తప్పులు వెతుకుతున్నారు. సినిమానే కాదు వ్యక్తిగత జీవితంలోనూ మనం ఏదైనా కొత్తగా ప్రయత్నిస్తే.. మిశ్రమ స్పందనే వస్తుంది. కమర్షియల్ చిత్రంలో వేయి తప్పులు ఉన్నా పట్టించుకోరు. కానీ, నాయికా ప్రాధాన్య చిత్రాల విషయంలో పరిస్థితి భిన్నంగా ఉంటుంది. మేం పడిన కష్టాన్ని గుర్తిస్తే చాలని కోరుకుంటున్నా. మీరు ప్రోత్సహిస్తే ఇలాంటి కొత్త కంటెంట్ చిత్రాలు వస్తాయని అభిప్రాయం వ్యక్తంచేశారు. తెలుగు ప్రేక్షకులు ఆదరిస్తారన్న ఆశతో లేడీ ఓరియెం-టెడ్ మూవీ తెరకెక్కించానంటూ దర్శకుడు ప్రవీణ్ భావోద్వేగానికి గురయ్యారు. ప్రతి సినిమాలో పాజిటివ్, నెగెటివ్ ఉంటాయి. 'పరదా' విషయంలో భూతద్దంలో చూసి మరీ తప్పులు వెతికి, దాన్ని హైలైట్ చేస్తున్నారు. మంచి కం-టె-ంట్‌ను వదిలేస్తున్నారు. సినిమా విడుదలై రోజులే అయింది. దాన్ని అప్పుడే జడ్జ్ చేయొద్దు. తెలుగులో ఇలాంటి కాన్సెప్ట్ సినిమా రాలేదని అనుకుంటు-న్నా. ముఖం కనిపించకుండా నటించేందుకు ఏ హీరోయిన్ అంగీకరిస్తుంది? కథను నమ్మి అనుపమ ఇందులో నటించింది. ఆమెకు జాతీయఅవార్డు రావాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు.

# కెజిఎఫ్ నటుడు దినేశ్ మృతి

సినీ పరిశ్రమలో విషాదం నెలకొంది. యష్ హీరోగా వచ్చిన కేజీఎఫ్ లో బాంబే డాన్ శెట్టి పాత్రలో నటించిన దినేష్ మంగళూరు కన్నుమూశారు. కొన్ని నెలలుగా అనారోగ్యంతో చికిత్స తీసుకుంటున్న ఆయన.. సోమవారం ఉదయం ప్రాణాలు విడిచారు. ఈ విషయాన్ని దినేష్ కుటు-ంబం తెలిపింది. ప్రస్తుతం ఆయన వయసు 63 ఏళ్లు. అంతకు ముందు ఎన్నో సినిమాల్లో నటించిన ఆయనకు కేజీఎఫ్ మూవీతో మంచి గుర్తింపు లభించింది. ఆయన మృతిపట్ల సినీ ప్రముఖులు సంతాపం తెలుపుతున్నారు. మంగళవారం సాయంత్రం ఆయన అంత్యక్రియలు జరగనున్నాయి. దినేష్ కేవలం నటు-డిగానే కాకుండా ఆర్ట్ డైరెక్టర్ గా ఎంతో ఫేమస్. దాదాపు 200లకు పైగా సినిమాలకు ఆర్ట్ డైరెక్టర్ గా పనిచేసి శాండల్ వుడ్ లో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. వీర మదకరి, చంద్రముఖి ప్రాణసకి, రాక్షస వంటి సినిమాలు ఆయనకు మంచి గుర్తింపును తెచ్చిపెట్టాయి. దినేష్ ప్రస్తుతం రెండు సినిమాల్లో నటిస్తుండగానే మరణించారు.

